విశాలాంధ్ర కృష్ణా జిల్లా

టోఫెల్ పరీక్షలకు 1,691 మంది విద్యార్థులు హాజరు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఆరు నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన టోఫెల్ ప్రిపరేటరీ సర్టిఫికేషన్ పరీక్షలకు 1,691 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. మండలంలోని కూచిపూడి (ఓరియంటల్), పెదసనగలు, భట్ల పెనుమర్రు, నిడుమోలు, చినముత్తేవి, కాజ, కోసూరు, మొవ్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పెదముత్తేవిలోనిఎయిడెడ్ హై స్కూల్, పెదపూడి, మంత్రి పాలెం, నిడుమోలు (ఉర్దూ) ఎంపీ యూపీ పాఠశాలలో ఈ పరీక్షలను నిర్వహించారు. ఈనెల 10వ తేదీన మూడు నుంచి 5వ తరగతి విద్యార్థుల వరకు ఈ పరీక్షలు నిర్వహించగా హై స్కూల్ విద్యార్థులకు ఈ పరీక్షలను శుక్రవారం నిర్వహించారు. ఈ పరీక్షలను స్మార్ట్ టీవీ లలో పేర్కొన్న ఫారెన్. లాంగ్వేజ్ ప్రశ్నలను విద్యార్థులు ఆంగ్ల మాధ్య మంలో తర్జుమా చేసి జవాబులు రాశారు. ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయుల పర్యవేక్షణలో ఉపాధ్యాయులు ఈ పరీక్షలను నిర్వహించారు. ఇదిలా ఉండగా క్షణముత్తేవి జిల్లా పరిషత్ హై స్కూల్లో స్మార్ట్ టీవీ సిస్టం పని చేయకపోవడంతో వాట్సాప్ ద్వారా పంపినీ ప్రశ్నలకు విద్యార్థులు జవాబులు రాసినట్టు సమాచారం.!!.

ఆదిలక్ష్మి కామేశ్వరి సన్నిధిలో వసంత నవరాత్రి వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి: శ్రీ క్రోజీ నామ సంవత్సరంప్రారంభం సందర్భంగా ఉగాది నుంచి తొమ్మిది రోజులు పాటు కొనసాగే వసంత నవరాత్రి ఉత్సవాల వేడుకలలో భాగంగా నాలుగవ రోజైన శుక్రవారం మహిళలు వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాపూరి వంశీయులఇలవేలుపైన శ్రీ ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారు (కూడేరు) లో ఈ వేడుకలలో కూచిపూడి, విజయవాడ, హైదరాబాద్ లకు చెందిన సువాసినులు పాల్గొని కుంకుమపూజ తో పాటు లలితా స్తోత్ర పారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వేద పండితులు కాపూరి అనంత పద్మనాభ శాస్త్రి (విజయవాడ) నిర్వహించగా కామేశ్వరి అమ్మవారి దేవాలయ పాలక మండలి పర్య వేక్షించారు.

వలంటీర్లు రాజీనామలు చేయవద్దు: యలవర్తి

విశాలాంధ్ర - గుడివాడ : వార్డు వలంటీర్లు వైసీపీ నాయకుల మాటలు నమ్మి రాజీనామాలు చేయవద్దని మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబులు అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిటిపి కార్యాలయంలోని ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొంత మంది వైసిపి నాయకుల మాట్లాలు నమ్మి వలంటీర్లు రాజీనామలు చేయవద్దన్నారు. మీరు నీతిగా, న్యాయంగా పనిచేస్తే టీడీపీ అధికారంలోకి రాగానే చంద్రబాబు ప్రకటించినట్లు వాలంట్రీలకు గౌవర వేతనం కింద రూ.10వేలు ఇస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో టిడిపి మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు,శౌంరి రామకృష్ణ, పొట్లూరి వెంకటకృష్ణారావు, బలసాని భావానీ, తదితరులు పాల్గొన్నారు.

వెనిగండ్ల గెలుపు కోసం అల్లుడి ప్రచారం

విశాలాంధ్ర - గుడివాడ : మామ గెలుపు కోసం అల్లుడు ప్రచారం నిర్వహించి అందరిని ఆకట్టును గుడివాడ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము అల్లుడు ఎన్ఆర్ఐ పిన్నమనేని ప్రతాప్ ప్రచారం. శుక్రవారం స్థానిక బైపాస్‌రోడ్డు నుండి ఏలూరు రోడ్డు మీదగా నెహ్రూచౌక్, మార్కెట్ సెంటర్ వరకు టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము అల్లుడు పిన్నమనేని ప్రతాప్ ప్రతి షాపుకు వెళ్లి వెనిగండ్ల రాము అవకాశం ఇస్తే అభివృద్ధి చూపిస్తామన్నారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్య క్షులు గోవాద శివ, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు నెరుసు కాశీ, యువత నున్న పృథ్వితేజ్, కొల్లిపర పవన్, ఆదిత్య, యక్కలి మణిదీప్, లోయ విజయ్, సురపునేని వంశీ, ఆలమూరి సాయి, వినయ్ బోసెట్టి శ్రీకాంత్, పవన్‌లు పాల్గొన్నారు.

ఘనంగా సౌమ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నందిగామ:నందిగామ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ కార్యాలయం టీడీపీ నేతలు, కార్యకర్తలు, యువత బీజేపీ నాయకులు జనసైనికులు తరలి వచ్చి సౌమ్యకి శుభాకాంక్షలు తెలియజేశారు.తన జన్మదిన రోజును ఓ పండుగలా జరిపిన ప్రతి ఒక్కరికీ సౌమ్య గారు కృతజ్ఞతలు తెలిపా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వర్గం గురించి ఆలోచించే వ్యక్తి చంద్రబాబు నాయుడు గారని మంచి సంక్షేమ పథకాలతో చంద్రబాబు మనకు అండగా నిలుస్తారని కూటమిని ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు.

మండు ఎండలో కుప్పల నూర్పిడులు...

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఒక ప్రక్క ఎండలు అగ్ని గుండాన్ని తలపిస్తున్న మరో ప్రక్క కూలీలు వరి గడ్డి పనులతో ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. గతంలో డిసెంబర్, జనవరి నెలల్లో కోతలు అయిన వెంటనే కుప్ప నూర్పులు చేసుకుని సంక్రాంతి సమయానికి ధాన్యాన్ని గృహాలకు చేర్చుకునేవారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా కుప్పవేసిన ప్రాంతంలో కళ్ళం ఏర్పాటు చేయడంతో 10 నుండి 20 సెంట్ల భూముల్లో అపరాలు దెబ్బతింటున్నాయని నూర్పుల్లు జనవరిలో చేయడం రైతులు మానివేశారు. మినుప పంట కూడా అయిన తరువాత వరి కుప్పల నూర్పిడి పనులు చేపడుతున్నారు.

ఈ ఎండల్లో వరి గడ్డి పనులు చేయలేక కూలీలు మోహం చాటేస్తున్నారు. ట్రాక్టర్‌కు సరిపడా కూలీలు కూడా రాకపోవడంతో ట్రాక్టర్ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారు. ట్రాక్టర్ యజమాని రైతు నుండి ఎకరానికి 8 వేల రూ పాయలు, రైతు ఇంటి వద్ద పురి ఏర్పాటు చేయాలంటే రూ.9 వేల తీసు కుంటారు. నేడు రైతు ఎకరానికి 10 వేల రూపాయలు ఇస్తాను అన్నా కూడా కుప్పలు నూర్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ఇంటి వద్ద పురి చుట్టు కునే రైతు కూడా నేడు అయిన కాడికి ధాన్యాన్ని కళ్ళంలోనే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రానున్న రోజుల్లో రైతులు వ్యవసాయం చేయాలంటే ఆకాశంలో అరుంధతి నక్షత్రం చూసినట్లుగా వచ్చే పరిస్థితులు ఉన్నాయి.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-పెదపారుపూడి: మండలంలోని విద్యుత్ స్తంభాలు, వైర్లు, సబ్‌స్టేషన్లలో మరమత్తుల నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుండి 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతున్నందున మండలములోని విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా విద్యుత్ గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి రామకృష్ణ ఒక పర్యటనలో శుక్రవారం తెలిపారు.

జిల్లాలో మంత్రిగా పనిచేసి మళ్ళీ గెలిచిన దాఖలు లేవు..

- కొడాలి నాని ఐదో సారి గెలిచి చరిత్ర తిరగా రాస్తారా
- మంత్రి అయిన గుడివాడకు జరిగింది శున్యమే
- సొంత నిధులతోనే అరకొర అభివృద్ధి
- గెలుపు కోసం తీవ్ర ప్రయత్నం

విశాలాంధ్ర - గుడివాడ : రాష్ట్ర రాజకీయాలలో గుడివాడ శాసనసభ్యునికి విపరీతమైన క్రేజ్. వరుసగా 4సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర సృష్టించిన ఘనత ఆయన సొంతం. యువతకు ఆయనంటే పిచ్చి అభిమానం. సొంత నియోజకవర్గంలోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా ఆయనకు అభిమానులు ఉన్నారు. ఆయనే గుడివాడ శాసనసభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని). గతంలో పాలక పార్టీపై మంత్రి పదవి సాధించిన తరువాత ప్రతి పక్షలపై విరుచుకుపడే తీరే ఆయనకు పాపులారిటీ తెచ్చిపెట్టింది. రాజకీయాలలో పెద్దపులిగా పేరుగాంచిన ఆయన నియోజకవర్గ అభివృద్ధిలో మాత్రం పూర్తి స్థాయిలో వెనుకబడి ఉన్నారు. దానికి కారణం గెలిచిన నాలుగుసార్లు ఆయన మూడుసార్లు ప్రతిపక్షానికే పరిమితమవ్వటం. నాల్గోవ సారి మంత్రి అయిన తరువాత కూడ నియోజవర్గనికి మాత్రం అయిన చేసిన అభివృద్ధి మాత్రం ఆరా, కోరా అనే నానుడి మాత్రం గుడివాడ ప్రజలలో ఉంది. ప్రతిపక్షలపై విరుచుకు పడడం తప్ప అయిన సాధించిన ఘనత మాత్రం శూన్యం. అయితే తన సొంత నిధులను వెచ్చించి తనకున్న పరిధిలో సాధ్యమైనంత వరకు అభివృద్ధి చేయటానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తూనే ఉన్నారు. అనే నానుడి కూడ ఉంది. 15 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లేని అసమతి, మంత్రి పదవి వచ్చిన తరువాత మాత్రం పూర్తిగా అసమతి పెరిగిపోయింది. దానికి ప్రదాన కారణం ముఖ్యమంత్రి జగనన్న ఏవరైన విమర్శిస్తే చాలు వారిపై నానికి తెలిసిన మాస్ బాషాలో విరుచుకు పడ్డం జరుగుతుంది. అయితే కొన్ని సందర్భాల్లో అయన బూతులు ఎక్కువగా ఉపయోగించడం వల్ల మహిళలలో అయనకు ఉన్న క్రేజ్ సగానికి పైగా పడిపోయిందనేది వాస్తవం. నాని దేశ, రాష్ట్ర రాజకీయాలపై ఎక్కువగా చర్చిస్తుంటారు. కొన్ని సందర్భంలో అయన మాటలు వింతగా కూడ ఉంటాయి. ఉదాహరణకు దేవాలయంలో అంజనేయస్వామి విగ్రహాన్ని, దేవుడు రథచక్రాలను కొంతమంది విద్రోహులు వాటిని ధ్వంసం చేశారు. అని ప్రతి పక్షాలు అంటే చాలు, పోతే ఏంటి, రాయికి ఉన్న చేయ్యే కదా, చక్రాలు మళ్ళీ చేయకుడదా అంటు సమాదనం చెబుతాడు. మీ తమ్ముడు పేకాటలో దొరకాడు దానిపై మీ స్పందన అంటే, అది ఎమైన నేరమా, ద్రోహమా అంటూ వ్యాఖ్యానించడం వంటి కూడ కొన్ని, సందర్భాలలో జరిగాయి. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, అయన సతీమణిపై విమర్శలు, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుపై అనుచిత వాఖ్యలు నానికి కొంత వరకు నష్టం కల్గించినట్లు కనబడుతున్నాయి. అయన ఎక్కువగా, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, అయన కుమార్డు లోకేష్, జనసేన అధ్యక్షుడు పవన్‌కాల్యాణ్‌ల పైనే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతారు. రాష్ట్రంలో గుడివాడకు ఎంతో ఘన చరిత్ర ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలలో అత్యధిక గుర్తింపు పొందిన నాయకుడు కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని). సినీ నిర్మాతగా, జూనియర్ ఎన్‌టిఆర్‌కు మిత్రుడిగా రాజకీయ రంగప్రవేశం చేసిన కొడాలి నాని ఏ పార్టీలో ఉన్నా రాజకీయ ప్రత్యర్థులపై విరుచుకుపడుతూ ఫైర్ బ్రాండ్‌గా తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్‌ను సంపాదించుకున్నారు. గుడివాడ నియోజకవర్గం నుండి ఏకదాటిగా నాలుగుసార్లు శాసనసభ్యునిగా గెలిచి కొత్త రికార్డులను సృష్టించారు కొడాలి నాని. రెండు సార్లు టీడీపీ ఎమ్మెల్యేగా, ఇప్పుడు వైకాపా నుండి ఎమ్మెల్యేగా విజయం సాధించి రెండున్నర సంవత్సరాలు మంత్రిగా కూడ పనిచేశారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శనిలాగా నాని పరిస్థితి తయారైంది. నాని ఎన్నిసార్లు గెలిచినా రాష్ట్రంలో మాత్రం తాను గెలిచిన పార్టీ అధికారంలో ఉండకపోవడంతో గుడివాడ అభివృద్ధి కుంటిపడిపోయిందనే చెప్పావచ్చు. మొదటి పది సంవత్సరాలు కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండడంతో గుడివాడకు ప్రత్యేక నిధులు తీసుకురాలేక పోయారు. ఇళ్ళస్థలాల కోసం కొడాలి గుడివాడ నుండి హైదరబాద్ వరకు కాలి నడకన పాదయాత్ర చేసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం 75 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. కొనుగోలు చేసిన భూమిలోనే ఇపుడు జగనన్న కాలనీ, టిట్కో గృహలు, నిర్మాణాలు జరిగిన, అవి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటు రాలేదు. కాంగ్రెస్ పార్టీ హయాంలో అప్పటి మంత్రి, మాజీ రాష్ట్ర ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. నేడు మాజీ ఎమ్మెల్యే, రావి వెంకటేశ్వరరావులు అప్పటి ఇన్‌చార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుతో మాట్లాడి గుడివాడ నియోజకవర్గానికి నిధులు విడుదల కావడానికి ఎంతో కృషి చెయ్యాడం వల్ల కొంత మేర వరకు అయినా అభివృద్ధి జరిగిందని చెప్పటంలో అతిశయోక్తి లేదు. గుడివాడ నియోజకవర్గంలో సుమారు 2లక్ష 404 ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 97299, స్త్రీలు 103094, ఇతరులు 11 మంది ఉన్నారు. గుడివాడ నియోజకవర్గంలో గుడివాడ పట్టణంతో పాటు 3 మండలాలు ఉన్నాయి. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాలు ఉన్నాయి. నందివాడ మండలంలో 23 పంచాయితీలు, గుడ్లవలేరు మండలంలో 22 పంచాయితీలు, గుడివాడ రూరల్ మండలంలో 21 పంచాయితీలు ఉన్నాయి. గుడివాడ పురపాలక సంఘంలో మొత్తం 36 వార్డులు ఉండగా జనాభా 99వేల 704మంది ఉన్నారు. గెలుపు కోసం తీవ్ర ప్రయత్నాలు ప్రతిరోజు ఎడ తేరిపి లేకుండా ఉదయం నుండి రాత్రి 11 గంటల వరకు ప్రచారం. అలసిపోయిన ఓపికతో తిరగడం, హరతులు పట్టేచోట 500లేక, 1000 వరకు పల్లేంలో వేయడం, చర్చిలు, మసీద్‌లు, దేవాలయల అభివృద్ధికి అక్కడికక్కడే నిధులు ఇవ్వడం, ప్రతిపక్షా నాయకలను తనవైపు తిప్పుకోవడం, ప్రత ఒక్కరితో ప్రేమ పూర్వకంగా మాట్లాడడం, కొంతమంది ఇబ్బంది పెట్టే ప్రశ్నలకు తనైదనా శైలిలో సమాధానాలు చెప్పాడం, ఎక్కువగా చిన్నారులను ఎత్తుకోవడం, యువతతో సేల్ఫీలు దిగడం, కొన్ని సమస్యలు వెంటనే, మరి కొన్ని సమస్యలను ఎలక్షన్ అయిన తరువాత పరిష్కరించే విధంగా హామిలు ఇవ్వడం జరుగుతుంది.

పట్టణంలో ప్రదాన సమస్యలుగా ఇప్పుడు చింతల కాల్వ పూర్తిగా కుదించుకు పోవడం, దోమలు వేసవి, శీతకాలం, వర్షకాలం అనే తేడా లేకుండ పేరిగిపోయి సైరా విహారం చేయడం, కంకిపాడు- విజయవాడ రాహదారి వల్ల ఎంతో మంది మృతువాత పడడం, రెండు పంపుల చెరువులు ఉన్నప్పటికి అందులో ఒకటి కొతకు గురి అయిన కనీసం మర్మతులు చేసి అయిన అది అందుబాటులోకి తీసురలేకపోవడం, టిడ్కో గృహలకు ప్రతేకంగా పంపులు చెరువును ఏర్పాటు చేయకుండ ప్రదాన పంపుల చెరువు నుండే నీటిని విడుదల చేయడం వల్ల, నేడు పట్టణంలో తీవ్ర తాగునీటి కోరత ఏర్పాడం జరిగింది.

ఏది ఏమైనప్పటికి ఈ ఎన్నికల్లో గతంలోని మంత్రులకు ఎవరికి దక్కని గెలుపు సాధ్యమౌతుందో, లేక పాత పద్దతే కోనసాగుతుందో ఎన్నికల వరకు వేచి చూడవలసిందే.

మానవ హక్కుల ప్రదాత అంబేద్కర్

- కేయూ ఉపకులపతి ఆచార్య జ్ఞానమణి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: కృష్ణా విశ్వవిద్యాలయం: స్వతంత్ర భారత దేశంలో మానవ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి, రాజ్యాంగ రచన ద్వారా తనకొచ్చిన అవకాశాన్ని సాకారం చేసిన మహోన్నత వ్యక్తి డా బి ఆర్ అంబేడ్కర్ అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి శ్లాఘించారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎస్సీ, ఎస్టీ విభాగం ఆధ్వర్యంలో నిర్వ హించిన డా బి ఆర్ అంబేడ్కర్ 134 వ జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు డా అంబేడ్కర్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు మాట్లాడుతూ డా అంబేడ్కర్ లో అనేక కోణాలు ఇమిడి ఉన్నాయి అని, ఒక్కో ఏడాది ఒక్కో కోణం ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు వెళ్లాలని కోరారు. తొలుత అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ జీవిత చరిత్ర పై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఉపకులపతి, రిజిస్ట్రార్ చేతుల మీదుగా నగదు బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఎస్సీ, ఎస్టీ విభాగం సమన్వయకర్త డా ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి పాల్గొన్నారు.

మొవ్వ క్షేత్రయ్యప్రభుత్వ జూనియర్ కాలేజీలో 91శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-కూచిపూడి: ఈ ఏడాది మార్చి ఒకటి నుంచి 20వ తారీకు వరకు జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండవ సంవత్సరంలో జనరల్ కోర్సులలో 91.26 శాతం ఉత్తీర్ణత సాధించింది. అలాగే వృత్తి విద్యా కోర్సులలో 92.9 శాతం ఉత్తీర్ణత శాతం సాధించింది.ఇదే విషయాన్ని ఆ కళాశాల ప్రధానాచార్యులు కే .ఏ. వి. ఎస్ .వి.ప్రసాద శాస్త్రి శుక్రవారం వెల్లడించారు. కాగా ఎం.పీ.సీ. గ్రూపులో కే. శ్రీవిద్య 1000 కి 963 మార్కులు, బై.పీ.సీ గ్రూపులో పి. శ్రావ్య 1000 కి 953 మార్కులు, సి.ఈ.సి గ్రూపులో పి. గోవర్ధన 1000 కి 921 మార్కులు సాధించి ఆయా గ్రూపులలో టాపర్స్‌గా నిలిచారు. అలాగే ఒకేషనల్ కోర్సు అయిన ఎం అండ్ ఏటి కోర్సులో 1000 కి 968 మార్కులుసాధించి మాడుగుల నాగ హర్షితప్రథమ స్థానంలో నిలిచినట్లు చెప్పారు.జనరల్ కోర్సు గ్రూపులైన ఎం.పీ.సీ.లో 37 మంది 34 మంది పాసై92 శాతం, బై.పీ.సీ.లో 34 మందికి ఉంది 30 మంది పాసై 88% సీ.ఈ.సీలో 24 మందికి 22 మంది పాసై 92 శాతం, హెచ్.ఈ.సి లో 8 మందికి 8 మంది పాసై నూరు శాతం ఉత్తీర్ణతను సాధించారు. ఇదిలా ఉండగా గత ఏడాది ఉత్తీర్ణత శాతంతో పోలిస్తే ఈ సంవత్సరం పెరిగినట్లు అలాగేప్రథమ సంవత్సరంలో జనరల్ కోర్సులలో 48.54శాతం, ఒకేషనల్ కోర్సులో 88.54శాతం ఉత్తీర్ణత లభించినట్లు ఆయన తెలిపారు.

వీరులపాడు మండలంలో వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలో కూడా వాలంటీర్స్ పరంపర కొనసాగుతుంది. శుక్రవారం దాచవరం,వెల్లంకి గ్రామాల పరిధిలో 15,,పెద్దాపురం పరిధిలో 22,బోడవాడ 08,కొణతాలపల్లి గ్రామ సచివాలయాల పరిధిలో 11 వెరసి మొత్తం 56 మంది వాలంటర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారని ఎంపిడీఓ శివ పార్వతి తెలిపారు.

చీమ చింతకాయతో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో...

విశాలాంధ్ర-అవనిగడ్డ : వేసవి రావడంతోనే చీమ చింతకాయలు, ఈతకాయలు, ముంజికాయలు వచ్చేస్తా యి. వీటిల్లో చీమ చింతకాయలు తింటే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని మన పూర్వికులు చెబుతుంటారు. ముఖ్యంగా చీమ చింతకాయలు తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. వగరు రుచితో కొన్ని, తీపి రుచితో కొన్ని ఉంటాయి. అయితే తీపి చీమ చింతకాయలు తినాలి. చీమ చింతకాయ లోపలి గింజలను తినకూడదు. ఈ చీమ చింతకాయలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఎంటో తెలుసుకుందాం. చీమ చింతకాయలు తింటే శరీరానికి అవసరం అయిన రోగ నిరోధక శక్తి వస్తుంది. వీటిలో విటమిన్ ఎ,బి,సి లతో పాటు మెగ్నిషియం, ఐరన్ ఇంకా ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. జ్ఞాపకశక్తిని పెంచి ఏకాగ్రతను కల్పించే గుణం వీటిలోనే ఉన్నాయి. చీమ చింతకాయలను డయాబెటిక్ వ్యాధి గ్రస్థులు కూడా తగు మోతాదులో తినవచ్చు. బరువు తగ్గాలి అనుకునే వారికి చీమ చింతకాయలు మంచి ఆహారం కూడా చీమ చింతలో కాల్షియం నిల్వలు ఉన్న కారణంగా ఎముక బలానికి ఉపయోగపడుతుంది. మోతాదుకు మించి వీటిని తింటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. బాలింతలు, గర్భిణీలు వీటిని తినకుండా ఉండటమే మంచిది. వగరుగా ఉండే చీమ చింతకాయలను తింటే గొంతుకు పట్టుకుంటుంది. కావున వాటిని తినకుండా తీపి వాటినే తినడం మంచిది.

చెరువును పూర్తి స్థాయిలో నింపాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : వేసవిని దృష్టిలో పెట్టుకుని 3 వ వార్డులోని గుర్రపు చెరువును పూర్తి స్థాయిలో తాగు నీటితో నింపాలని అవ నిగడ్డ ఇన్‌చార్జ్ ఈఓపిఆర్‌డి కిషోర్ అన్నారు. గత రెండు రోజుల నుండి దివిసీమ వ్యాప్తంగా ఉన్న మంచినీటి చెరువులను నింపుకునేందుకు ఇరిగేషన్ అధికారులు సాగునీటి కాలువల ద్వారా తాగు నీటిని విడుదల చేయడంతో బుధవారం పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒక చమురు యంత్రం, రెండు మోటర్లు ఏర్పాటు చేయగా గురువారం ఈఓపిఆర్‌డి కిషోర్ చెరువు నీటి మట్టాన్ని పరిశీలించి ఒక చమురు యంత్రం, రెండు మోటర్ల ద్వారా చెరువును నింపడం అయ్యే పని కాదని, తోట శ్రీనివాసరావుకు చెప్పడంతో హుటా హుటినా మరో చమురు యంత్రాన్ని ఏర్పాటు చేసి తాగు నీటి చెరువుకు పంట కాలువల్లోని నీటిని మళ్లించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ వేసవి మే నెలల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరగనున్నాయని వాతావరణ శాఖ అధికా రులు ముందస్తుగానే హెచ్చరికలు జారీ చేశారు. దీనితో భూగర్భ జలాలు అడుగంటకుండా ఉండేందుకు తాగు నీటి చెరువుల్లో నీటిని పూర్తి స్థాయి మట్టం చేరేవరకు చమురు యంత్రాలు, మోటర్లు పంట కాలువల్లో నీటిని తరలించాలని కిషోర్ అన్నారు.

చెక్ పోస్టులు తనిఖీ

విశాలాంధ్ర-వీరులపాడు:మండలానికి ఆనుకొని ఉన్న అంతః రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లను స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్ టి ఎఫ్ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయ ఆకస్మికంగా పెద్దాపురం గ్రామాలలో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అక్రమ నగదు, మద్యం,గంజాయి అక్రమ రవాణాలను అరికట్టేందుకు పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. నగదు, మద్యం ఏదైన మొదలుగు అక్రమ రవాణా పట్టుబడిన యెడల తక్షణమే అధికా రులకు సమాచారం అందించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ కంచికచర్ల ను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో బి. సత్యన్నారాయణ, ఎస్సై వై.నాగేంద్ర కృష్ణ,హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ దాసు, ఈవోపిఆర్డీ ఏసు బాబులు పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణానికి మేము సైతం సిద్ధం

విశాలాంధ్ర అవనిగడ్డ : సీతారాముల కళ్యాణంకి మేము సైతం సిద్ధం అంటూ చిన్నారులు శ్రీకారం చుట్టారు. సీతారాముల కళ్యాణం వాడ వాడల నిర్వహించేందుకు శ్రీరామ భక్తులు ఇప్పటికే రామాలయాలకు రంగులు వేయడం, చలువ పందిర్లు వేయడం వంటి కార్యక్రమాలకు ఇప్పటికే శ్రీకారం చుట్టారు. అందుల్లో భాగంగా నేడు కనుమరుగు అవుతున్న సీతారాముల వారి ఊరేగింపును గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు తెరపైకి తీసుకువచ్చారు. త్రిభుజాకారంలో కర్రలతో, వేప మండలతో ఏర్పాటు చేసుకుని మూడు వైపులా మూసివేసి అందులో సీతారాముల వారి చిత్రపటాన్ని ఉంచి రాముడొస్తు న్నాడు.. రాముడమ్మ భజే , దేవుడొస్తు న్నాడమ్మ...దేవుడమ్మ భజే అంటూ చిన్నారులు ఇంటింటికి సీతారాముల చిత్రపటంతో ఏర్పాటు చేసిన మందిరంతో వెళ్ళి సీతారాముల వారి పాటలు పాడుతూ భజనలు చేస్తూ గృహంలో ఇచ్చిన రూపాయి, ఐదు, పది రూపాయలను చిన్నారులు తీసుకుని వాటి కోసం ప్రత్యేక హుండీ ఏర్పాటు చేశారు. గృహిణులు ఇచ్చిన ఈ హుండీలోని కానుకలతో 17 వ తేది బుధవారం శ్రీరామనవమిని పురస్కరించుకుని నాలుగు రోడ్ల కూటలిలో చలువ పందిరి ఏర్పాటు చేసి సీతారాముల కళ్యాణం నిర్వహించి వడపప్పు , పానకం ప్రసాదంగా భక్తులకు అందచేయడం జరుగుతుందని చిన్నారులను గురువారం రాత్రి తెలిపారు. కనుమరుగవుతున్న సనాతన ధర్మాలను చిన్నారులు నేడు మరళా గుర్తుచేస్తున్నారు.

సమాజ చైతన్యం కోసం పరితపించిన కామ్రేడ్ 'యక్కల'

విశాలాంధ్ర- గూడూరు: పెడన నియోజకవర్గం గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో పేరిశెట్టి ఉమాకాంతం అధ్యక్షతన శుక్రవారం యక్కల ప్రభాకరరావు ప్రథమ వర్ధంతి సభలో తొలిత పార్టీ శ్రేణులు యక్కల ప్రభాకర రావు, ఇంటి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె వి వి ప్రసాద్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు హాజరయ్యారు. కళాకారుడిగా బాల భాస్కర వివర్స్ సొ సైటీ మేనేజర్ గా, గ్రామ అభివృద్ధి కోసం సమాజాన్ని చైతన్యం చేయడం కోసం పరితపించిన వ్యక్తి కప్పలదొడ్డి మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ యక్కల ప్రభాకరరావు అని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లల మరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే వి వి ప్రసాద్ మాట్లాడుతూ కామ్రేడ్ యక్కల ప్రభాకర రావు, కప్పలదొడ్డి గ్రామం సర్పంచ్ గా రెండు పర్యాయాలు చేసిన కాలంలో కమ్యూనిస్టు ఆలోచనలతో మనిషికి కావలసినవి మంచినీరు, విద్య మరియు వైద్యం అందించారు. ఆయన సర్పంచ్‌గా పనిచేసిన హయాంలో గ్రామంలో రక్షిత మంచినీటి పథకాన్ని భగత్ సింగ్ కాలనీ, నిర్మాణానికి ఆయన ఎనలేని కృషి చేశారు కప్పలదొడ్డి గ్రామంలో యువజన సంఘం స్థాపించిన నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయిలో అనేక పదవుల్లో పనిచేశారు. ఆల్ ఇండియా వేవర్ ఫెడరేషన్ బందా రు ఆనంద్ ప్రసాద్ మాట్లా డుతూ కానీ ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల మీద ఓటు బ్యాంకు ప్రేమ తప్ప నిజమైన ప్రేమ లేదని గుర్తు చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి టీ తాతయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ ఆల్ ఇండియా వేవర్ ఫెడరేషన్ కృష్ణాజిల్లా అధ్యక్షులు పిచ్చుక ఫణి కుమార్, పెడన పట్టణ సీపీ ఐ కార్యదర్శి తుమ్మ చిన్న కొండయ్య , సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు ప్రభాకరరావుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు నాయకులు పాడిన విప్లవ గీతాలు ఆహుతులను ఆలోచింపచేసాయి. సీపీఐ పెడన నియోజకవర్గం సీపీఐ నాయకులు సీపీఐ కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ప్రకటన

నా క్లయింట్లు యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, యల్.ఐ.సి కాలనీ, జె.పి. నగర్, డోరు నెం.54-19-57ఇ రు, సాయి నిలయ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.401 రు కాపురస్తులు 1) మన్నవ సుబ్బారావు గారి కుమారుడు మన్నవ సురేంద్రబాబు, 2) మన్నవ సురేంద్రబాబు గారి భార్య మన్నవ శ్రీదేవి గారలు సంయుక్తంగా పొంది యావన్మందికి తెలియజేయునది, కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, వై.యస్.ఆర్. తాడిగడప మున్సిపాలిటీ ఏరియాలో చేరిన, కానూరు గ్రామ ఆర్.యస్.నెం.184/1రు దాఖలా చ.గ.464.0లు స్థిరాస్తి నివేశన స్థలము, అందలి అసెస్మెంటు నెం.1192031345, డోరు నెం.18-637 ర్లుగా గల ఆర్.సి.సి. డాబా మరియు ఎ.సి.సి. రేకుల యిల్లు గల అస్తిని యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, గవర్నరుపేట, శివాలయం దగ్గర, మసీదు వీధి, డోరు నెం.27-8-22 రు, పూనపాటి ఎన్‌క్లేవ్, సెకండ్ ఫ్లోరు కాపురస్తులు 1) ముసునూరి (లేటు) రామారావు గారి భార్య ముసునూరి కామాక్షి అనే విజయ, 2) ముసునూరి (లేటు) రామారావు గారి కుమారుడు ముసునూరి రాఘవేంద్రరావు గారల ది.05-03-2024వ తేదీన విక్రయ ఖరారు అగ్రిమెంటును వ్రాయించుకొని యున్నారు. అయితే సదరు ఆస్తి 1) ముసునూరి కామాక్షి అనే విజయ గారికి ది.05-06-1996వ తేదీన శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, 47వ వాల్యూం, 171 ట 178 పుటలలో దస్తావేజు నెం.1439/1996 రు విక్రయ దస్తావేజు రీత్యానున్నూ... 2) ముసునూరి రాఘవేంద్రరావు గారికి ది.17-08-2023వ తేదీన శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం.1796/2023 రు దఖలు దస్తావేజు రీత్యానున్నూ సంక్రమించబడి యున్నది. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా యెట్టి అభ్యంతరములు గాని, హక్కులు గాని వగైరా అన్యాక్రాంతములు జరిపిన యెడల నాకు గాని, నా క్లయింట్సుకు గాని ఈ ప్రకటన విడుదల అయిన తేదీ నుండి 7 రోజుల లోపు తెలియపరచవలసినదిగా కోరుచున్నాము. సదరు గడువు అనంతరం వచ్చు అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని నా క్లయింట్సును బద్ధులను చేయజాలవు.

షెడ్యూలు

కృష్ణా జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాఖా, పెనమలూరు మండలం, వై.యస్.ఆర్. తాడిగడప మున్సిపాలిటీ ఏరియాలో చేరిన, కానూరు గ్రామ ఆర్.యస్.నెం.184/1 రు దాఖలా చ.గ.464.0లు స్థిరాస్తి నివేశన స్థలము, అందలి అసెస్మెంటు నెం.1192031345, డోరు నెం.18-637 ర్లుగా గల ఆర్.సి.సి. డాబా మరియు ఎ.సి.సి. రేకు యిల్లు గల ఆస్తికి హద్దులు: తూర్పు: పంచాయితి రోడ్డు అ.60.0లు, దక్షిణము: దాగర్లమూడి సాంబశివరావు వగైరాల ఆస్తి అ.68.1లు, పడమర: పి.వి.యస్.యస్. ప్రసాద్ గారి ఆస్తి అ.61.1లు, ఉత్తరం: ముసునూరి కామాక్షి అనే విజయ గారి మిగులు ఆస్తి అ.69.10లు. యీ నాలుగు హద్దుల మధ్య చ.గ.464.0లు లేక చ.మీ.387.96ల స్థిరాస్తి నివేశన స్థలము, అందలి ఆర్.సి.సి. డాబా మరియు ఎ.సి.సి. రేకుల యింటి కట్టడములు, సదరు యింటికి అమర్చబడిన యావద్విశిష్ట కలప వగైరా సామాను, కరెంటు ఫిట్టింగ్స్, కరెంటు సర్వీసు కనెక్షన్, దాని సెక్యూరిటీ డిపాజిట్‌తో సహా, యావత్తు వసరులు, యావత్తు యీజిమెంట్ హక్కులతో సహా...

ఇట్లు: జాన్ షడ్రక్ బందెల
B.Tech., LL.M.
అడ్వకేట్
ఫ్లాట్ నెం.1, అమాస్ కౌంటి, షిరిడి సాయి నగర్, గుణదల, విజయవాడ-520 004, యన్‌టిఆర్ జిల్లా. సెల్: 97033 44110

కవితల పోటీల్లో రాజశేఖర్‌కు ప్రత్యేక బహుమతి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: కొత్తగూడెం భద్రాద్రి జిల్లాలోని పాల్వంచ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల కవితల పోటీల్లో విజయవాడ నగరానికి చెందిన కవి పాణిగ్రాహి రాజశేఖర్ కు ప్రత్యేక బహుమతి లభించింది. ఉగాది వేడుకల్లో భాగంగా జరిగిన సంబరాల్లో కవితల పోటీల విజేతలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. చౌర్యం..మీకెంత ధైర్యం శీర్షికతో రాసిన కవితకు నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, కవి పాణిగ్రాహి రాజశేఖర్ కు ప్రత్యేక బహుమతి లభించింది. పాల్వంచలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో పాణిగ్రాహి రాజశేఖర్‌కు నగదు బహుమతితో పాటు జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు సాహితీ వేత్తలతో పాటు పాల్వంచకు చెందిన ప్రముఖులు, అధికారులతో పాటు పరిషత్ కార్యదర్శి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీలకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీల పట్ల నిరక్షంతో, వివక్షతో, అంటారాని వారిగా చుస్తూ, హేళనలు చేస్తున్న టిడిపి పార్టీ అధినేత చంద్రబాబు తక్షణం తన వ్యాఖ్యలను ఉప సంహరించుకుని,క్షమాపణలు చెప్పాలని జగనన్న రాష్ట్ర అభిమాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కావూరి జయకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వీరాంజనేయులుసు ఎన్నికల్లో పోటీ చేయడానికి జగన్ అవకాశం కల్పించారు. ఈ వీరాంజనేయులు కుటుంబ పోషణ కోసం టిప్పర్ డ్రైవర్‌గా పని చేస్తున్న ఉన్నత విద్యావంతుడు అటువంటి వ్యక్తిపై చంద్రబాబు కులహాంకారం, పెత్తందారీ మనస్తత్వంతో దళితులు, బహుజనులను చులకనగామాట్లాడటం అత్యంత దుర్మార్గామైన విషయం అన్నారు. గతంలో ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఎస్సీలో ఎవరైనా పుట్టాలనుకుంటార అని వారి ఆత్మగౌరవంను భగం కల్గించిన పెత్తందారి మనస్సు ఉన్న నాయకుడని ఆగ్రహం వ్యక్తం చేశారు.టిప్పర్ డ్రైవర్ గాళ్ళు, ఎడమ చేతి వేలిముద్ర గాళ్ళ అంటూ హేళన చేశారన్నారు.తక్షణమే ఎస్సీల కు బహిరంగా క్షమాపణలు చెప్పాలి. లేదంటే జగనన్న రాష్ట్ర అభిమాన సంఘం ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.డా.బి.ఆర్ అంబేద్కర్ వయస్సును ప్రామాణికంగా ఓటు హక్కు కల్పించి దాని ద్వారా చట్టసభలకు ప్రవేశానికి కల్పించాంన్నారు.అదే బాటలో ముఖ్యమంత్రి జగనన్న పేదలు, రోజు వారి కూలీలు, నిరాక్షరాసులు, మంచి చదువుకున్న వారిని, మేధావులను అందర్ని కలుపుకోని కులలాకు అతితంగా, ఆర్థిక స్తోమతలకు భిన్నంగా ఆలోచిస్తూ ఎన్నికలల్లో టిక్కెట్లు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాజవరపు వెంకటేష్‌బాబు,లేళ్ళపూడి లాజర్, రమేష్‌రెడ్డి,పాల్గొన్నారు.

ప్రజల భవిత కాంగ్రెస్‌తోనే సాధ్యం

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వింత సంజీవరెడ్డి

విశాలాంధ్ర -పెనమలూరు: ప్రజల భవితకు పునాది కాంగ్రెస్ తోనే సాధ్యమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వింత సంజీవరెడ్డి అన్నారు. పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశం కానూరులోని ధనేకుల మురళీమోహన్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ధనేకల మురళి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వింత సంజీవరెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశానికి కాంగ్రెస్ పార్టీ అందించిన ఫలాలను నేడు పాలనలోని పార్టీలు అనుభవిస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం అందించాలని పార్టీ నాయకులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. జరగబోయే నామినేషన్ ప్రక్రియ మరియు ప్రచార కార్యక్రమాల గురించి చర్చించి తగు సూచనలు చేశారు. అలాగే బూతులు ఏజెంట్లని నియమించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిసేల సుబ్రహ్మణ్యం, పెడన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సొంటి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిలారు వెంకటరత్నం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ హమీద్ ,మహిళా నాయకురాలు రాధా మాధవి, పల్లి నవీన్, పెనమలూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆరికట్ల సురేష్ , కంకిపాడు మండల అధ్యక్షులు రాజశేఖర్ వర్మ, ఉయ్యూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నాయక్ ,రవి కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కాంట్రాక్టు కార్మికురాలికి మెరుగైన వైద్యం అందించాలి: ఐఎఫ్‌టీయూ

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఇబ్రహీంపట్నం ఆర్టీసీ కాంట్రాక్టు కార్మికురాలు సాలి మేరీకి మెరుగైన వైద్యం అందించాలని ఐఎఫ్‌టీయూ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం.రామకృష్ణ వినతిపత్రం అందజేశారు. ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో కాంట్రాక్టు కార్మికురాలుగా పనిచేస్తున్న సాలి మేరీ ఈ నెల తొమ్మిదో తేదీన విధుల్లో ఉండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల తీవ్ర గాయాలకు గురైందని వివరించారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని, ఈ సంఘటనపై విచారణ నిర్వహించాలని కోరగా, తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని ఎండీ హామీ ఇచ్చారు. రామకృష్ణ మాట్లాడుతూ విద్యుత్ షాక్‌తో పడిపోయిన మేరీనీ అధికారులు గానీ, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఆమె కుటుంబసభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని ఆటోలో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని వివరించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల కుమార్, షేక్ మీరాతోపాటు మేరీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని ఘనంగా చేద్దాం

విశాలాంధ్ర-విజయవాడ: భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 జయంతిని దళితల హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకుందామని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుట్టి రాయప్ప, నగర అధ్యక్షులు సంగుల పేరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ నెల 14వ తేది ఉదయం 10.30 గంటలకు విజయవాడ బందరు రోడ్డులోని 125 అడుగుల కాంస్య విగ్రహం వద్ద నివాళులర్పించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. డీహెచ్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

తాగునీటి ఎద్దడిని నివారిస్తాం..!

- ☞ నిత్యవసర 'ధరలను అదుపు చేయలేని మోదీ, జగన్
- ☞ హారతులిచ్చి ఆదరిస్తున్న స్థానిక మహిళలు
- ☞ కొండ ప్రాంత ఇళ్ల రిజిస్ట్రేషన్‌కై హామీ
- ☞ ఇండియా కూటమిదే విజయం
- ☞ సీపీఐ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి

జీ. కోటేశ్వరరావు

విశాలాంధ్ర -విజయవాడ(చిట్టినగర్): కొండ శివారు ప్రాంతాల ఇళ్ళకు త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తానని సీపీఐ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి జీ కోటేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్, సీపీఎం (ఇండియా కూటమి) బలపరిచిన సీపీఐ అభ్యర్థి జీ కోటేశ్వరరావు ప్రచార యాత్రలలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ఐదు సంవత్సరాల కాలంలో పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి, ప్రజల నెత్తిన ఆర్థిక భారాన్ని మోపిందన్నారు. మోదీ, జగన్ ఎన్నికలలో ఓట్లు రాబట్టేందుకు, కంటి తుడుపు చర్యగా గ్యాస్ బండ కు రూ 200 తగ్గించి, అధికార కుయుక్తులు పన్నుతున్నారని, దీనిని ప్రజలంతా గమనించాలని విజ్ఞప్తి చేశారు. టిడ్కో ఇళ్ల లబ్దిదారులు 6556 మందిని గుర్తించి, వారి నుండి వేలాది రూపాయలు డిపాజిట్లు కట్టించి, ఇల్లు మంజూరు చేయలేదని, వారందరికీ న్యాయం కోసం, ఇళ్ల మంజూరు కోసం ఇండియా కూటమి తరపున అండగా ఉంటామన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజా సమస్యలపై పనిచేసే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని స్థానిక ప్రజలకు కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఉదయం 48వ డివిజన్ సోరంగం వద్ద ప్రారంభమైన ప్రచార పాదయాత్ర సొరంగం అడ్డరోడ్డు, తమ్మిన కనకమ్మ వీధి, సాదు జాన్ వీధి, ఈద్గా మహల్ రోడ్ మీదుగా వాగు సెంటర్ కొండపై భాగం, క్రింద ప్రాంతాల్లో ప్రతి ఇంటింటికి స్థానికులను అభ్యర్థించారు. సాయంత్రం 45వ డివిజన్ కబేల వద్ద ప్రారంభమైన ప్రచార యాత్ర రోటరీ నగర్, బ్రహ్మయ్య నగర్, ఊర్మిళ నగర్, భగత్ సింగ్ నగర్, ఏకలవ్య నగర్, సీతారా సెంటర్ మీదుగా చర్చి సెంటర్లో ముగించారు.

ఈ రెండు డివిజన్ లలో అభ్యర్థి కోటేశ్వరరావుకు హారతులిచ్చి ఆశీర్వదిస్తూ.. ఓట్లు ఊరికే రావని, నిత్యం ప్రజల సమస్యల కోసం, మా ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేసే వారికే మా మద్దతు ఉంటుందని, మీకే మా ఓట్లని అభయాన్నిచ్చారు.

పకడ్బందీగా ఈవీఎం ర్యాండమైజేషన్

- కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : శాస్త్రీయంగా పకడ్బందీ ప్రణాళికతో తొలి విడత ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు, జేసీ డా.పీ.సంపత్‌కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి హాజరయ్యారు. తొలుత కలెక్టర్ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఎన్నికల నిర్వహణలో భాగమైన ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివ రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలో 234 పోలింగ్ స్టేషన్లు, విజయవాడ పశ్చిమలో 253, విజయవాడ సెంట్రల్‌లో 257 పోలింగ్ స్టేషన్లు 10 ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్లు, మైలవరంలో 295 పోలింగ్ స్టేషన్లు, ఒక ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్, నందిగామలో 222, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 222 పోలింగ్ స్టేషన్లు మొత్తం 1,792 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వివరించారు. విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి 2,151 కంట్రోల్ యూనిట్లు, 2,151 బ్యాలెట్ యూనిట్లు, 2,330 వీవీప్యాట్‌లు అవసరమని, ఇదే స్థాయిలో అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎంల అవసరముందన్నారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా అదనపు యూనిట్లను కూడా అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు. ఈవీఎం మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం ఈ డేటా ఆధారంగా గొల్లపూడిలోని ఈవీఎం గోదాము వద్ద ఈవీఎంలను నియోజకవర్గాలకు అందించే ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ర్యాండమైజేషన్ డేటా ఆధారంగా పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లతో పాటు వీవీప్యాట్‌లను అందించే ప్రక్రియ సజావుగా సాగుతోందని తెలిపారు. నాలుగైదు రోజుల పట్టే ఈ కార్యక్రమం పకడ్బందీ సన్నద్ధత కారణంగా ఒకటిన్నర రోజుల్లోనే పూర్తవుతుందని వివరించారు. ఇక్కడి నుంచి అత్యంత భద్రత మధ్య తరలించే ఈవీఎంలను ఆయా నియోజకవర్గాల ఆర్‌వోల పరిధిలోని స్ట్రాంగ్ రూమ్స్‌లో భద్రపర్చడం జరుగుతుందని, ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలపటంతో పాటు ఈ ప్రక్రియలో భాగస్వాములైన రాజకీయ పార్టీల ప్రతినిధుకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 13, 14 తేదీల్లో పీవోలు, ఏపీవోల శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఆర్‌వో భవానీ శంకర్, కేఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఆర్‌వో కిరణ్మయి, నందిగామ, తిరువూరు ఆర్‌డీవోలు మాధవి, రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్‌వో వెంకటేశ్వర్లు, ఈవీఎం నోడల్ అధికారి మహేశ్వరరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్‌తో పాటు రామయ్య(టీడీపీ), శివరామ ప్రసాద్(వైసీపీ), శ్రీహరి(బీజేపీ), కృష్ణ(సీపీఎం) పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'శారద విద్యా సంస్థల' విజయకేతనం

యస్.యామిని 466/470, కె.జాన్ మార్లిటో 465/470, డి. మాధురి 465/470, జి.రసజ్ఞ 465/470, ఏ.నాగసాయి 464/470, జి.తేజశ్విని 464/470, పి.సాయి వ 464/470

జూనియర్ బై.పి.సి

యస్ జాహ్నవి 435/440, బి.సింధు 433/440, సి.హెచ్ శ్రీరామ్ 430/440, కె యషిత 430/440, బి.అనన్య 429/440, సి.హెచ్.బ్రాహ్మణి 428/440

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : శుక్రవారం విడుదలైన ఇంటర్ పరీక్షా ఫలితాలలో శారద విద్యాసంస్థల విద్యార్థులు ఘన విజయం సాధించారు. జూనియర్ యమ్.పి.సి విద్యార్థులు యస్. యామిని -466/470, కె. జాన్ మార్లిటో -465/470, 2. డి మాధురి -465/470, జి. రసజ్ఞ- 465/470, ఏ.నాగసాయి 464/470, జి.తేజస్విని -464/470, పి. సాయి వర్ష 464/470 వై హర్ష నందన వెంకట సంతోష్ 463/470, కె. రోహిత్ 463/470 మరియు రైనాజైన్ 463/470 జూనియర్ బై.పి.సి విద్యార్థులు యస్ జాహ్నవి -435/440, బి.సింధు -433/440, సి. హెచ్ శ్రీరామ్- 430/440, కె యషిత 430/440, బి.అనన్య -429/440 మరియు సి. హెచ్. బ్రాహ్మణి 428/440 మార్కుల ఉత్తీర్ణతో, జూనియర్ ఇంటర్లో మంచి మార్కులతో విజయం సాధించారు.సీనియర్ యమ్.పి.సి విద్యార్థులు సి.హెచ్ శ్రీరామ్ సంజీవ్ 987/1000 టి. నాగభారతి -987/1000, కె నవ్య చంద్రిక -987/1000, సి. హెచ్ శ్రావణి 987/1000, మనస్వి దుర్గా 986/1000, టి. లక్ష్మీ తేజస్విని 984/1000 సీనియర్ బైపిసి ఎ మధుమేఘన -989/1000, యమ్. లావణ్య -987/1000 ఆర్.సింధుశ్రీ 982/1000, బి. తేజశ్వి మోహన 980/1000 మరియు యమ్ చిన్మయి - 980/1000మార్కుల ఉత్తీర్ణతతో సీనియర్ ఇంటర్లో మంచి మార్కులతో విజయం సాధించారు. ఇప్పటి పోటీ ప్రపంచంలో మంచి మార్కులు సాధించాలంటే విద్యార్థులు, అధ్యాపకులు మరియు తల్లితండ్రుల పాత్ర ఎంతో ఉండాలని, పరిమిత విద్యార్థులతో ఇంటర్ ఫలితాలలో కళాశాల విద్యార్థులు ఇంత మంచి ప్రతిభ చూపడంలో విద్యార్థులు చాలా గర్వకారణంగా ఉందని శారద విద్యాసంస్థల చైర్మన్ డా. వై రమేష్బాబు అన్నారు. విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. మేనేజింగ్ డైరెక్టర్ వై శారదాదేవి మాట్లాడుతూ, ముందుగా ఎప్పుడైనా విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించాలని వారి అభివృద్ధికి దోహదపడాలన్నారు. అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీచైతన్య

విశాలాంధ్ర-విజయవాడ: ఇంటర్మీడియేట్ ఫలితాల్లో శ్రీచైతన్య కళాశాల ఏలూరు రోడ్డు క్యాంపస్ విద్యార్థులు సత్తా చాటారని కాలేజీ డీన్ జి.హరిబాబు తెలిపారు. శుక్రవారం ప్రకటించిన సీనియర్ ఇంటర్ ఫలితాల్లో తన కళాశాల విద్యార్థిని పరిశా వర్షిణి ఎంపీసీ విభాగంలో 988 మార్కులు సాధించినట్లు చెప్పారు. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో తమ విద్యార్థులు 463, 462, 461, 460, 460 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ బైపీసీ విభాగంగా 432, 430, 425, 420 మార్కులు సంపాదించినట్లు చెప్పారు. సీనియర్ బైపీపీలో 970, ఎంఈసీలో 955 మార్కులు తమ విద్యార్థులు సొంతం చేసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అసోసియేట్ డీన్ మీరావలి, కళాశాల ప్రిన్సిపల్ ఎస్.గోకర్ణేశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో త్రివేణి విజయ పరంపర

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఇంటర్ ఫలితాల్లో త్రివేణి కళాశాల విద్యార్థులు విజయం పరంపర కొనసాగిస్తున్నారని ఈ కళాశాల ప్రిన్సిపాల్ బీ.సీతారామిరెడ్డి తెలిపారు. ఇంటర్ ప్రదమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో త్రివేణి కళాశాల విద్యార్థులు సాధించిన ప్రగతిని ఆయన శుక్రవారం మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో సీనియర్ ఇంటర్‌లో 94 శాతం, జూనియర్ ఇంటర్‌లో 91 శాతం సాధించటం కళాశాలకు గర్వకారణమన్నారు.

ఎంపీసీ సీనియర్ ఇంటర్‌లో పీ.లహరి 972, పీ.కావ్య 970, ఎంఈసీలో వీ.అనూష 958 మార్కులు, జూనియర్ ఇంటర్‌లో ఎస్‌కే.ముస్కాన్ 463/470, జూనియర్ ఎంఈసీలో పీ.జోయ్యత్స్న 485 మార్కులు, జూనియర్ ఈసీఈలో ఏ.ఐఆయి మనోజ్ఞ 473 మార్కులు సాధించినట్లు తెలిపారు. వీరితో పాటు పలువురు మంచి మార్కులు సాధించినట్లు తెలిపారు. మాథ్స్‌లో 75/75 మార్కులు 18 మంది సాధించగా, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో 60/60 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, అధ్యాపకులను ఆయనతో పాటు డైరెక్టర్‌లు శ్రీధర్, సాంబరెడ్డి, క్యాంపస్ ఇన్‌చార్జిలు పుష్పలత, విజయలక్ష్మి, శ్యామల అభినందించారు.

అక్రమ రవాణా-సెక్స్ వర్కర్ల సమస్యలుపై హామీ ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అక్రమ రవాణా బాధితులు- సెక్స్ వర్కర్స్ తమ జీవితంలో ప్రతి అంశం లోను ప్రతిచోట వివక్షత, కళంకం ఎదుర్కొంటూ కనీసం పునరావాసం తోపాటు నష్టపరిహారం అందక చాలా దయనీయ స్థితిలో జీవిస్తున్నారని వారి సమస్యలు పై రాజకీయ పార్టీలు దృష్టి పెట్టి వారి ఎన్నికల మేనిఫెస్టో లో తమకు హామీ ఇవ్వాలని కోరుతూ అక్రమ రవాణా భాదితులు-సెక్స్ వర్కర్స్ రాష్ట్ర సమాఖ్య "విముక్తి" డిమాండ్ చేశారు.శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో స్వచంద సంస్థలుతో కలిసి తమ డిమాండ్‌ల చార్టర్‌ను విడుదల చేశారు.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో విముక్తి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. అపూర్వ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం 2022 నాటికీ రాష్ట్రంలో షుమారు 1.40 లక్షల మంది వ్యభిచారం లో ఉన్నారని, దేశం లోనే ఆంధ్ర ప్రదేశ్ మొదటి స్థానం లో ఉందని,ఈ వృత్తిలోనికి ప్రవేశించే వారి సంఖ్య మన రాష్ట్రం లో ఏటా పెరుగుతుంది. ప్రధానంగా జీవనోపాధి లేకపోవడం, కుటుంబ ఆర్థిక పరిస్థితులు, ప్రేమ, ఉపాది, ఉద్యోగ అవకాశాలు పేరిట మోసపోయి ఈ వృత్తిలోనికి వచ్చే వాళ్లు ఏటా పెరుగుతున్నారు. 10 నుంచి 15 శాతం మంది ఈ వృత్తిలోనికి వస్తున్నారని అంచనా. కొత్తగా వృత్తిలోకి వస్తున్నవారి వయసు సరాసరి 18 నుంచి 40 ఏళ్ల మధ్య ఉంటోంది. ఇదేవిధంగా వయసు రీత్యా ఈ వృత్తి నుంచి వైదొలుగుతున్న వారు కూడా పది శాతం వరకు ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. అక్రమ రవాణా భాదిత మహిళలకు, సెక్స్ వర్కర్స్ కు పునరావాసం కల్పించడం లోను, వారికీ నష్టపరిహారం అందించి వీరిని జనజీవన స్రవంతి లో చేర్చడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆందోళన వ్యక్తం చేసారు. విముక్తి రాష్ట్ర కార్యదర్శి పుష్ప మాట్లాడుతూ వృత్తితో సంబంధం లేకుండా, ఈ దేశంలోని ప్రతి వ్యక్తికి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం గౌరవప్రదంగా జీవించే హక్కు ఉందని చెప్పనవసరం లేదు. అయితే ఈ ప్రాథమిక హక్కు నేడు సెక్స్ వర్కర్లు వారి పిల్లలకు అందుబాటులో లేదు, ఫలితంగా వారు, వారి పిల్లలు గౌరవంగా జీవించే హక్కును కోల్పోయి తమ పనికి సంబంధించిన సామాజిక కళంకాన్ని భరించి, సమాజంలోని వివక్ష కు గురిఅవుతున్నారన్నారు. బాధితులకు కమ్యూనిటి ఆధారిత పునరావాసం కల్పించాలని, ప్రాథమిక సేవలు, విద్య, అక్రమ రవాణా వ్యవస్థను ఎదుర్కోవ దానికి ఒక బలమైన కొత్త వ్యవస్థ కోసం చట్టం రుపొందించాలని, రాష్ట్రంలో కోతగా ఏర్పాటు చేసిన యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ నేరుగా అక్రమ రవాణా కేసులు చేపట్టేలా చూడాలని, ప్రభుత్వ విధాన రూపకల్పన వాటి అమలు, పర్యవేక్షణ వంటి సెక్స్ వర్కర్స్,అక్రమ రవాణా భాదితులను పాల్గొనేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో విముక్తి నాయకులు శాంతి, సల్మాతో పాటు హెల్ప్ ప్రోగ్రాం మేనేజర్ వి.భాస్కర్ పాల్గొన్నారు

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఇంటర్ ఫలితాల్లో మోడరన్ అకాడమి ప్రభంజనం

సంజన శ్రీవాత్సవ్ మిశ్రిత

విశాలాంధ్ర-విజయవాడ: ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాల్లో మోడరన్ అకాడమి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సీనియర్ ఇంటర్ ఎంఈసీ విభాగంలో సీహెచ్.సంజన 977 మార్కులు, జీవీఎ శ్రీవాత్సవ్ 971 మార్కులు, ఏ.మిశ్రీత 967 మార్కులతో అపూర్వ ప్రతిభ కనబర్చారు. సీనియర్ ఇంటర్‌లో 92.8 శాతం ఉత్తీర్ణత సాధించగా జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 89.5 శాతం ఉత్తీర్ణత సాధించారు. కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులలో విద్యార్థులు అత్యధిక మార్కులు పొందారు. 38 సంవత్సరాలుగా సుంకర పాపారావు ఆధ్వర్యంలో కామర్స్ విద్యారంగంలో అసాధారణ ఫలితాలు సాధిస్తున్న మోడరన్ అకాడమి విద్యా సంస్థ వరసుగా విజయ పరంపర కొనసాగిస్తుంది. అధ్యాపక సిబ్బంది అనుభవం, అంకిత భావం, ఉత్తమైన విద్యా ప్రమాణాలతో కూడిన విద్యసంస్థను ఎంచుకున్నందుకు అసాధారణమైన ఫలితాలు సాధించగల్గినట్లు విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రకటించారు. తమ సంస్థలో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ అధ్యాపక బృందం తరుపున కళాశాల ప్రిన్సిపల్ కేవీ సునీల్‌చాంద్ శుభాకాంక్షలు తెలిపారు.

భద్రత అంశాల్లో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవటంతో పాటు భద్రత అంశాలలో ప్రతిక్షణం అప్రమత్తతో ఉండాలని దక్షిణ మధ్యరైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్(పిసిఓఎమ్) బి.నాగ్య అధికారులకు, సిబ్బందికి సూచించారు.ఆయన డివిజన్‌లో పర్యటనలో భాగంగా శుక్రవారం మచిలీపట్నం-విజయవాడ సెక్షన్‌ను తనిఖీ చేశారు. మచిలీపట్నం స్టేషన్‌లో అధికారులు,సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ప్లాట్‌ఫారమ్స్,ఎస్.ఎస్ కార్యాలయంలో భద్రతా అంశాలను తనిఖీ చేశారు. అమృత్ స్టేషన్ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు.మచిలీపట్నంలోని సిబ్బంది రన్నింగ్ రూమ్,కోచింగ్ డిపోలను పరిశీలించి డిపోల నిర్వహణ గురించి సిబ్బందిని ప్రశ్నించారు.అనంతరం అధికారులతో కలసి నిర్మాణంలో ఉన్న మచిలీపట్నం పోర్టుకు వెళ్లారు. పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వై. విద్యా శంకర్,రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పోర్టు అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. మచిలీపట్నం ఓడరేవును ప్రపంచ స్థాయి టెర్మినల్‌గా అభివృద్ధి చేసేందుకు రైల్వే అడ్మినిస్ట్రేషన్ నుండి పూర్తి స్థాయి సహాయాన్ని అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈయన వెంట సీనియర్ డిఓఎమ్ డి.నరేంద్రవర్మ, ఏడిఎమ్ఈ జి.ఉదయభాస్కర్,ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు,ఆపరేటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ వన్ టౌన్ : మండు వేసవిలో దాహార్తిని తీర్చటానికి డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటి మరియు బి ఆర్ టి యస్ వాకర్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో మజ్జిగ పంపిణీకి సహకారం అందించిన మాదాల కాశీ విశ్వేశ్వరరావు జ్ఞాపకార్థం మరియు అంగడాల ప్రసూనాంభ జ్ఞాపకార్థం మాదాల రాధ కృష్ణ , అంగడాల కుమార్ దాతలుగ సహకారం అందించారు. .ఈ కార్యక్రమానికి బి ఆర్ టి యస్ వాకర్స్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్ వసంత కుమార్ మాట్లాడుతూ వేసవిలో మజ్జిగ పంపిణీకి దాతలు సహకారం అందించాలని కోరారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వారు బి ఆర్ టి యస్ వాకర్స్ క్లబ్ కోశాధికారి గుర్రం ఏడుకొండలు, సభ్యులు విల్సన్ రాజు,పి.సాయి, విశ్వేశ్వరయ్య, రాజారావు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK ASMADUNNISA BEGUM** (Old Name), **W/o. Rohini Kumar**, R/o. D.No. 2-473, Vinayaka Temple St., Tirumala Center, Poranki, Vijayawada - 521137, Krishna Dist., A.P. I, have changed my name as **NADKUDITI PAVANI** (New Name). Here after my name is known as **NADKUDITI PAVANI.**

CHANGE OF NAME

I, PREETI VIJAY KUMAR ARORA (Old Name), W/o Vikas Sethi, residing at 54-20/4-7,Plot No.6, Gurunanak Colony, VIJAYAWADA -520008, NTR District, AP. I have changed my name to PREETI ARORA (New Name). Hence forth, I will be known as **PREETI ARORA.**

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

BAJAJ FINSERV

కార్పొరేట్ ఆఫీస్ : 3వ అంతస్తు, బజాజ్ ఫిన్‌సర్వ్ ఆఫ్ పూనె-అహ్మద్‌నగర్ రోడ్డు, విమన్ నగర్, పూనె-411014

బ్రాంచ్ ఆఫీస్ : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, డోర్ నం.32-9-17, మధు మహాలక్ష్మి చాంబర్స్, ఇప్పిచెట్టు దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ-520010

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

ఎం/ఎస్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకం దారు ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/సహరుణగ్రహీత(లు) బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి నుంచి హామీగాపెట్టిన ఆస్తిపై హోమ్ లోన్(లు)/లోన్(లు) కొరకు తీసుకున్న అసలు మొత్తం అలాగే దానిపై వడ్డీ, వ్యయం చేసిన ఇతర చార్జీలను తిరిగి చెల్లించటంలో విఫలమైన పర్యావసానంగా వారి రుణం(లు) ఫిబ్రవరి-01, 2020న నిరర్థక ఆస్తులుగా (ఎన్‌పీఏలుగా) మారిపోయినవి. ఇందుకనుగుణంగా సెక్యూరిటైజేషన్ అండ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) మరియు దాని నిబంధనల క్రింద చివరిగా తెలిసిన వారి చిరునామాలకు నోటీసు (లు) పంపడమైనది. అయితే సదరు నోటీసులు అందజేయబడక తిరిగి పంపబడినవి. కనుక ఎప్పటికప్పుడు రుణ సౌకర్యాల కింద వినియోగించుకున్న బకాయిలను చెల్లించవలసిందిగా ఈ ప్రచురణ నోటీసు ద్వారా సదరు రుణగ్రహీత (లు)/సహరుణగ్రహీత(లు)కు ఇందు మూలముగా తెలియజేయడమైనది.

లోన్ ఎకౌంట్ నం./రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) యొక్క పేరు	హామీగాపెట్టిన/తాకట్టు/స్థిర ఆస్తి/ నిర్బంధం విధించే ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం
బ్రాంచ్ -, లోన్ అగ్రిమెంట్ నంబర్ P409PBL3617805 తేది: 28.12.2021 **1.అక్షయ ఇన్‌ఫ్రా టీహెచ్ఆర్** దాని యజమాని అర్/ఓ. డోర్ నెం. 45-4-176 పేరయ్య చెట్టి అనుపత్రి ఎదుట, కళ్యాణం వారి వీధి, కొత్తపేట, గుంటూరు గ్రామం, గుంటూరు మండలం, గుంటూరు జిల్లా.- 522001. ఫోన్:7680032773 ఇ-మెయిల్ ఐడి- MAKINENI333@GMAIL.COM వద్ద మరియు అర్/ఓ. ఫ్లాట్ నెం. 2 (1ఎఫ్-202) మొదటి అంతస్తు స్నేహ రెసిడెన్సీ డి. నం. 40-12-3/3ఎ ఆర్.ఎస్.నెం. 72/2ఎ1 పటమట ఎస్ఆర్ఓ. పటమట విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ అర్బన్ మండలం, కృష్ణా జిల్లా ఏపీ-520010 వద్ద కూడా. **2.మాకినేని రామ కృష్ణ తండ్రి మాకినేని పూర్ణచంద్రరావు,** అర్/ఓ. 12-13-14/16 చావరాలవారి బారాక్స్ కుగ్నాన్ హాస్పిటల్ రోడ్, కొత్తపేట, గుంటూరు-522001 ఫోన్: 7680032773 ఇమెయిల్ ఐడి- MAKINENI333@GMAIL.COM వద్ద మరియు డోర్ నెం. 45-4-176 పేరయ్య చెట్టి అనుపత్రి ఎదుట, కళ్యాణం వారి వీధి, కొత్తపేట, గుంటూరు గ్రామం, గుంటూరు మండలం, గుంటూరు జిల్లా.- 522001. ఫోన్:7680032773 ఇ-మెయిల్ ఐడి- MAKINENI333@GMAIL.COM వద్ద మరియు అర్/ఓ. ఎం1జీ11-202 9వ ఫేజ్ కేపీహెచ్‌బీ కాలనీ వాటర్ ట్యాంక్ కూకట్‌పల్లి హైదరాబాద్ 500072 ఫోన్: 7680032773 ఇ-మెయిల్ ఐడి- MAKINENI333@GMAIL.COM వద్ద కూడా. **3.యశోదా దేవి మాకినేని** అర్/ఓ. 12-13-14/16 చావరాలవారి బారాక్స్ కుగ్నాన్ హాస్పిటల్ రోడ్, కొత్తపేట, గుంటూరు-522001 ఫోన్: 7680032773 ఇమెయిల్ ఐడి- MAKINENI333@GMAIL.COM వద్ద. **4. మాకినేని ఉహిత్ పృథ్వీ తండ్రి రామకృష్ణ మాకినేని,** అర్/ఓ. 12-13-14/16 చావరాలవారి బారాక్స్ కుగ్నాన్ హాస్పిటల్ రోడ్, కొత్తపేట, గుంటూరు-522001 ఫోన్: 7680032773 ఇమెయిల్ ఐడి- MAKINENI333@GMAIL.COM వద్ద మరియు అర్/ఓ. 53-17-18 అల్లిపూరివీధి , మద్దిలపాలెం పెట్రోల్ బంక్ దగ్గర, విశాఖపట్నం అర్బన్ పీ& టి కాలనీ (వీఎం) విశాఖపట్నం , ఆంధ్ర ప్రదేశ్ 530013, ఫోన్: 7680032773 ఇమెయిల్ ఐడి- MAKINENI333@GMAIL.COM వద్ద కూడా. **5.వెంకట రామయ్య లింగమనేని తండ్రి పట్టాభి రామయ్య లింగమనేని,** అర్/ఓ. 12-13-14/16 చావరాలవారి బారాక్స్ కుగ్నాన్ హాస్పిటల్ రోడ్, కొత్తపేట, గుంటూరు-522001 ఫోన్: 7680032773 ఇమెయిల్ ఐడి- MAKINENI333@GMAIL.COM వద్ద మరియు అర్/ఓ. 53-17-18 అల్లిపూరివీధి , మద్దిలపాలెం పెట్రోల్ బంక్ దగ్గర, విశాఖపట్నం అర్బన్ విశాఖపట్నం , ఆంధ్ర ప్రదేశ్ 530013, ఫోన్: 7680032773 ఇమెయిల్ ఐడి- MAKINENI333@GMAIL.COM వద్ద కూడా.	ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట, ఆర్.ఎస్.నం.72/2, ఉప విభజన ప్రకారం ఆర్.ఎస్.నం.72/2ఎ1, డోర్ నం.40-12-3/3ఎ, అసెస్‌మెంట్ నం. 1073190648, స్నేహ రెసిడెన్సీగా ఉన్న భవనం యొక్క మొదటి అంతస్తులో ఆర్ఎస్ఎన్ 72/2 పటమట, విజయవాడ (ఏపీ) నందు గల మొత్తం 988 చదరపు గజాల విస్తీర్ణపు నుంచి 46 చదరపు గజాల అవిభాజ్య మరియు అనిర్దిష్ట ఉమ్మడి హక్కుతో 1200 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు 120 చదరపు అడుగుల పార్కింగ్ ఏరియా గల ఫ్లాట్ నం.2 (1ఎఫ్-202), మొత్తంగా. హద్దులు: ఎ) **భూమి యొక్క హద్దులు:** తూర్పు: వీరవనేని సుభాష్ చంద్రబోస్ యొక్క ఆస్తి, పడమర: ఆమ్మల పూర్ణచంద్రరావు ఆస్తి, ఉత్తరం: నల్లూరి గోపీనాథ్ సన్స్ & ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు. బి) **ఫ్లాట్ హద్దులు:** తూర్పు: ఓపెన్ టు స్కై, కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: మెట్లు & ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై	15.03.2024 15.03.2024 నాటికి రూ. 29,70,880/- (ఇరవై తొమ్మిది లక్షల డెబ్బైవేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే)

అందజేయబడని నోటీసు(ల)కు ప్రత్యామ్నాయంగా ఈ చర్య తీసుకోబడుచున్నది. ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోగా పైన డిమాండు చేయబడిన బకాయి మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీతో చెల్లించవలసిందిగా పైన ప్రస్తావించబడిన రుణగ్రహీత (లు)/సహరుణగ్రహీత(లు)/హామీదారు(లు) లకు సూచించడమైనది. మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే (బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి అందుబాటులో ఉన్న ఇతర పరిష్కార హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా) సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తి స్వాధీనం చేసుకునేందుకు తదుపరి చర్యలు తీసుకోబడతాయి. పైన ప్రస్తావించబడిన ఆస్తులపై బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జి కలిగియున్నందున పైన పేర్కొన్న వ్యక్తులు ఎటువంటి అన్యాక్రాంతాలకు, థర్డ్‌పార్టీ ప్రయోజనాన్ని సృష్టించడానికి ప్రయత్నించరాదని కూడా ఇందుమూలముగా సూచించడమైనది.

తేది : 13-04-2024, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, ఎం/ఎస్. బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

ఇంటర్ ఫలితాల్లో కృష్ణా జిల్లాకు ప్రథమ స్థానం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో 90 శాతం పాస్ పర్సంటేజ్ తో, ఫస్ట్ ఇయర్లో 84శాతం పాస్ పర్సంటేజ్ తో ఓవరాల్ ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ లో ఆంధ్రప్రదేశ్లో కృష్ణాజిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో9.99 లక్షల మంది ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. సెకండ్ ఇయర్ లో 17,425 మందికి గాను 15,688 మంది, ఫస్ట్ ఇయర్లో 20,324 మందికి గాను 17,070 మంది పాసయ్యారు. ఎన్టీఆర్ జిల్లా సెకండ్ ఇయర్ లో 87% ఫస్ట్ ఇయర్ లో 79 శాతంతో ఓవరాల్ గా మూడో స్థానంలో నిలిచింది. సెకండ్ ఇయర్ లో 34,156 మందికి గాను 29,707 మంది ఫస్ట్ ఇయర్లో 38,307 మందికి గాను 30,353 మంది పాసయ్యారు. జిల్లాస్థాయిలో కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ కళాశాల లలో మచిలీపట్నం లేడీ యామ్ధిల్ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ స్థానంలో నిలిచింది. సెకండ్ ఇయర్ లో 1000 కి గాను 978 మార్కులు, ఫస్ట్ ఇయర్ లో 500 కు గాను 494 మార్కులు సంపాదించి కాలేజీని జిల్లా స్థాయిలో నిలిపినందుకు ప్రిన్సిపల్ అయినంపూడి ఆనంద్ విద్యార్థులను అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో మొవ్వ జూనియర్ కళాశాలకు ప్రథమస్థానం

విశాలాంధ్ర- కూచిపూడి: 2022-2024 విద్యాసంవత్సరానికి మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో జిల్లాలో ప్రథమ స్థానం సాధించినట్లు ఆ కళాశాల ప్రధానాచార్యులు ప్రసాద్ శాస్త్రి శుక్రవారం విలేకరులకు తెలిపారు. జనరల్ కోర్సులలో 91.26శాతం ఉత్తీర్ణత సాధించిందని, గత విద్యా సంవత్సరంలో కూడా 73.2శాతంతో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని, ఈ ఏడాది కూడా ఆ బాటలోనే పయనించినట్లుఆయన తెలిపారు. పిల్లలకు విద్యా బోధనలో సహకరించిన సహోపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ - ఆంధ్ర బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు వద్ద ఉన్న తెలంగాణ - ఆంధ్ర బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద ఏపి రాష్ట్ర స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ కమీషనర్ వారి ఆదేశాల మేరకు జోన్ 2 పరిధిలో గల మంగళగిరి,అసిస్టెంట్ కమీషనర్ కె.విజయ ప్రత్యేకంగా ఇతర రాష్ట్రాల నుండి తరలి వస్తున్న వాహనాలను ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా వాహనాలతో పాటు ప్రత్యేకంగా వోల్వా బసును ఆపి లగేజీని చెక్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగటం కోసం బార్డర్ లో ఎన్నికల అధికారి ప్రత్యేక నిఘాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,బార్డర్ చెక్ పోస్టు నుండి అక్రమ మద్యం, గంజాయి,నగదు,వెండి,బంగారం,గిఫ్ట్ ఆర్టికల్స్ లను తరలించడం పై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి,కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెబ్ సిఐ లు మణికంఠ రెడ్డి,శ్రీధర్,జియస్టి అధికారి బషీరుద్దీన్,ఫారెస్ట్ అధికారి ప్రసన్న లీలా,చిల్లకల్లు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రవి,యస్.యస్.టి టీం వెంకట్రామయ్య, కానిస్టేబుల్ శివ నాగరాజు, రవాణా శాఖ పిజె సురేష్ కుమార్,యం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ స్వామివార్ల విగ్రహాల ప్రతిష్ఠ

విశాలాంధ్ర - ఘంటసాల : ఘంటసాల మండలం, తూర్పు లంకపల్లి గ్రామంలో సుమారు రూ.30 లక్షలతో నిర్మించిన నూతన దేవాలయంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, అమృతలింగం, సీతాలక్ష్మణ హనుమంత్ సమేత శ్రీరాముల వారి నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు అడుసుమిల్లి హేమచంద్రరావు ఆధ్వర్యంలో అర్చకబృందం మంటప పూజలు, గణపతిపూజ, పుణ్యాహవాచనము, గర్తన్యాసము ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ప్రధాన ఆలయంలో శ్రీలక్ష్మీనారసింహస్వామి వారి నూతన విగ్రహం, ఇరువైపుల సీతాలక్ష్మణ హనుమంత్ సమేత శ్రీ రాముల వారు, అమృత శివలింగము నూతన విగ్రహముల ప్రతిష్టా మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అలాగే మహా పూర్ణాహుతి కార్యక్రమం జరగ్గా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూర్ణహుతిలో నవధాన్యాలు, నైవేద్యాలు సమర్పించి స్వామివార్లకు పూజాధి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిపించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రెండువేలకు పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు గువ్వాబత్తిన శోభనాద్రి, కమిటీ సభ్యులు బుర్రా నాగరాజు, పతకూరి శ్రీనివాసరావు, మోత్కూరి హరిగోపాల్, ముద్రగడ రత్నగిరి పర్యవేక్షించగా భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లను చేశారు. భవిష్యత్తులో దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి కళ్యాణమండపాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిసంఘం మాజీ అధ్యక్షులు గువ్వాబత్తిన నాగేశ్వరరావు, పరిశే చలపతి. గ్రామస్తులు, లంకపల్లి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బహుజనులు రాజ్యాధికారం చేపట్టాలి :పరంజ్యోతి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్: స్వాతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినా అగ్రవర్ణాల దోపిడీకి ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీలు బలైపోతున్నారని, అగ్రవర్ణాల మెడలువంచి బహుజనులకు రాజ్యాధికారాన్ని కట్టబెట్టే ఆలోచనతో బహుజన సమాజ్ పార్టీ ముందుకు వెళుతుందని రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడు పరంజ్యోతి అన్నారు. శుక్రవారం శ్రీనివాస్ నగర్ లోని కే. కన్వెన్షన్ హాల్లో మచిలీపట్నం ఎంపీ ఏడుగురు ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆకాంక్షకు అనుగుణంగా స్వర్గీయ కాన్షీరామ్ ఆలోచనలతో సోదరి మాయావతి పార్టీని ముందుకు తీసుకు వెళుతున్నారని ఆమె నాయకత్వంలో దేశంలో బహుజనులకు అధికారం కట్టబెట్టి ప్రయత్నం చేస్తున్నా మన్నారు. రాష్ట్ర కన్వీనర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ దేశంలో 85 శాతం ఉన్న ప్రజలను పైకి రానీయకుండా 15శాతం ఉన్న అగ్రవర్ణాలు పెత్తనం చలాయిస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు, రాజ్యాధికారాన్ని అందించడమే లక్ష్యంగా బీఎస్పీ పని చేస్తుంది అన్నారు.

22న కన్నా నామినేషన్

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన, బీజేపీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఈ నెల 22న నామినేషన్ వేయనున్నట్లు పార్టీ వర్గాలు గురువారం తెలిపాయి. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఓటర్లకు తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి అయిన కన్నా లక్ష్మీనారాయణ 22న ఉదయం 10 గంటలకు నామినేషన్ దాఖలు చేయుచున్నారు. నామినేషన్ రోజు ఉదయం ఎనిమిది గంటలకు టీడీపీ అభ్యర్థి కన్నా క్యాంప్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ దాఖలు చేయుచున్నారు.

ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లు పటిష్టపరచాలి

-కలెక్టర్ డీకే బాలాజీ

విశాలాంధ్ర-బ్యూరో మచిలీపట్నం: సాధారణ ఎన్నికలకు సంబంధించి ఓట్లు లెక్కింపు కేంద్రంలో పటిష్టవంతమైన ఏర్పాట్లు గావించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా స్థానిక కృష్ణ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ఓట్ల లెక్కింపు కేంద్రంలో చేయవలసిన ఏర్పాట్ల గురించి శుక్రవారంకలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి చర్చించారు. ముఖ్యంగా పోలింగ్ అనంతరం ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పోలైన ఓట్లతో కూడిన ఈవీఎంలు కౌంటింగ్ కేంద్రానికి తరలించి భద్రపరుచుటకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా స్ట్రాంగ్ రూమ్ లు కౌంటింగ్ హాళ్ల ఏర్పాట్ల ప్రణాళిక కలెక్టర్ పరిశీలించారు. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి, రెండవ అంతస్తులలో ఏ ఏ అసెంబ్లీ నియోజకవర్గాలకు స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేయాలో అధికారులకు సూచించారు. పోలింగ్ అనంతరం అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవీఎంలు స్ట్రాంగ్ రూములలో భద్రపరచుటకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా వేరువేరు మార్గాలు ఏర్పాటు చేస్తూ అవసరమైన బార్కేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఏర్పాటు చేస్తున్న ఓట్ల లెక్కింపు హాళ్ల లోనికి ఈవీఎంలు తీసుకొని వచ్చుటకు, కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు ప్రవేశించుటకు 3 వేరువేరు మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం అవసరమైన మెష్ లతో కూడిన బారికేడింగ్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ అనంతరం ఆయా నియోజకవర్గాల నుండి ఈవీఎంలతో ఎన్ని వాహనాలు వస్తాయి, వాటిని పార్కింగ్ చేయుటకు తగిన ఏర్పాట్లు, పార్కింగ్ ప్రదేశంలో చేయవలసిన ఏర్పాట్ల గురించి చర్చించారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాల్లో ఎత్తు పల్లాలు సరి చేయించాలని అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, వాహన చోదకులకు ఆహారం సరఫరా, మొబైల్ టాయిలెట్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. విశ్వవిద్యాలయం ఆవరణ చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఈవీఎంలను కలెక్టరేట్లోని ఈవీఎం గోడౌన్ లో భద్రపరుచుటకు చేయవలసిన ఏర్పాట్ల గురించి ముందుగానే ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో కే చంద్రశేఖర రావు, పంచాయతీరాజ్ ఎస్ ఇ విజయ కుమారి, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో తనిఖీలు ముమ్మరం చేయాలి

- కలెక్టర్ డీకే బాలాజీ

విశాలాంధ్రబ్యూరో -మచిలీపట్నం: ఎన్నికలు సజావుగా నిష్పక్షపాతంగా జరిగేందుకు విజిలెన్స్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ లో తమ ఛాంబర్ లో ఎక్సైజ్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు, జిల్లా ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటీ లతో సమావేశం నిర్వహించి ఇప్పటివరకు విజిలెన్స్ బృందాలు తీసుకున్న చర్యలు సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు మద్యం ప్రభావాన్ని గణనీయంగా తగ్గించి ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరిగేందుకు విజిలెన్స్ బృందాలు తనిఖీలు విస్తృతం చేసి, మద్యం అక్రమ రవాణా, బెల్ట్ షాపులు అరికట్టుటకు చర్యలు తీసుకోవాలన్నారు. రిటైల్ మద్యం షాపులు రోజువారి తనిఖీలు నిర్వహించి, మద్యం స్టాక్, అమ్మకాలు తనిఖీ చేయాలన్నారు. పోలింగ్ తేదీకి 48 గంటల ముందు డ్రై డే గా పాటిస్తూ షాపు లు మూసి ఉంచాలని, మద్యం సరఫరా కూడా వారం ముందుగానే తగ్గించాలని సూచించారు. ఈసీ నిబంధనలు మేరకు అధికారుల ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నది లేనిది పరిశీలించాలని, ఎన్ఫోర్స్మెంట్ పటిష్టవంతంగా జరుగుతుంటే భయం ఏర్పడుతుందని, జిల్లా కలెక్టర్ కూడా రాండంగా చెక్ చేయడం జరుగుతుందని క్షేత్రస్థాయికి మెసేజ్ వెళ్లాలన్నారు. పోలింగ్కు ముందు డ్రై డే గా పాటించే 48 గంటల్లో మద్యం అక్రమ రవాణా పై, అమ్మకాలపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. జిల్లా ఎన్నికల నియంత్రణ కమిటీ రోజు వారి నివేదికలు సమర్పించాలన్నా రు. డబ్బు సీజర్ కు సంబంధించిన కేసులు త్వరగా డిస్పోస్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరెన్టెంట్ అవులయ్య, ఎస్ ఈ బి అధికారులు, ఎన్నికల వ్యయ నోడల్ అధికారి కె భాస్కరరావు, కమిటీ సభ్యులు జడ్పీ సీఈఓ ఆనంద్ కుమార్, డిడి ట్రెజరీస్ ఎస్. రవికుమార్ పాల్గొన్నారు.

కూటమి గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం:వర్ల కుమార్ రాజా

విశాలాంధ్ర-కూచిపూడి: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఎన్డీయే కూటమితో మాత్రమే సాకారమవుతుందని జనసేన,బి.జె.పి బలపరిచినపామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో శుక్రవారం రాత్రిఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే సమయానికి ప్రపంచ వ్యాప్తంగా రాష్ట్రానికి ఒక గుర్తింపు ఉండేదని,అభివృద్ధికి చిరునామాగా, సంక్షేమానికి నిర్వచనంలా రాష్ట్రంలో పాలన సాగేది. కానీ, గత ఐదేళ్ల పాలనంతా దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు, అకృత్యాలు తప్ప ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఉపాధి కల్పించకుండా బటన్ నొక్కుడే ప్రభుత్వ కర్తవ్యం అనేలా వ్యవహరించే వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండడం మన రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమని ఆందోళన వ్యక్తం చేశారుఒకవైపు చంద్రబాబు డీఎస్సీతో ఉద్యోగాలు భర్తీ చేయడమే లక్ష్యంగా తొలి సంతకం పెడతానంటుంటే.. ప్రైవేటు సైన్యంలా పని చేసే వాలంటీర్ వ్యవస్థ కోసం తొలి సంతకం పెడతాననడంతోనే ఎవరి విజన్ ఏంటో ప్రజలు అర్థం చేసుకోవాలనిరాష్ట్ర ప్రజల భవిష్యత్తు, యువత జీవితాల కోసం చంద్రబాబు ఆలోచిస్తుంటే.. జగన్ మోహన్ రెడ్డి మాత్రం యువతను తన అడుగులకు మడుగులొత్తేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడనితీవ్రంగా విమర్శించారు.ఇలాంటి దగాకోరు పాలకులు ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని,యువత జీవితాలను చిత్తు చేసి అయినా తన ఆస్తులు పెంచుకోవాలనుకునే జగన్ రెడ్డి లాంటి నాయకుల్ని రాష్ట్రం నుండి తరిమేందుకు ప్రజలంతా ఏకం కావాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు సంక్షేమం, సాధికారత అందించడంతో పాటు, సంపద సృష్టి చంద్రబాబు లక్ష్యమని, ప్రజల ఆస్తులు తాకట్టు పెట్టే దుర్మార్గ పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ కార్యసిద్ధులై పని చేయాలని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్,టి.డి.పి.మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వర రావు, మండల కార్యదర్శి తులసీదాస్, కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, జనసేన మండల అధ్యక్షులు చలమశెట్టి శ్రీనివాసరావు, బిజెపి మండల అధ్యక్షులు మదిరి కిరణ్, బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు పోలన అశోక్ కుమార్,తాతా ప్రభాకర్ రావు,మాజీ సర్పంచ్ నాగభూషణం,పెనుమాక బాబురావు,జయరాజు, మురారి నాగరాజు, గుంప గంగాధర్,రాజశేఖర్,మేస్త్రి నాని,శీలం బాబురావు,యద్దనపూడి రాఘశేఖర్,పార్లమెంటు నాయకులు, నియోజకవర్గ నాయకులు,తెలుగుయువత, అనుబంధ సంఘాల నాయకులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే బీసీల అభివృద్ధి : లావు శ్రీకృష్ణ దేవరాయలు

విశాలాంధ్ర-వినుకొండ: బీసీలు అంటే తెలుగుదేశం తెలుగుదేశం అంటేనే బీసీలని నరసరావుపేట టీడీపీ పార్లమెంటు అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదురు. ఎన్డీఏ కూటమి జనసేన బీజేపీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవ రాయలను వినుకొండ అసెంబ్లీ అభ్యర్థి జీవి ఆంజనేయులు విజయాన్ని కాంక్షిస్తూ జయహో బీసీ సభ నిర్వహించారు. నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున అన్ని కులాల చెందిన బీసీలు హాజర య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు న్యాయవాది సైదారావు అధ్యక్షత వహించారు. ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ. నాడు ఎన్టీఆర్ హయాంలో బీసీలకు పెద్దపీట వేశారని. ఎర్రం నాయుడు. అయ్యన్నపాత్రుడు. నేడు అచ్చ నాయుడు రాష్ట్ర అధ్యక్షులుగా గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే నేడు జగన్ ప్రభుత్వం 24 శాతానికి కుదించిందన్నారు. జగన్ రెడ్డికి బీసీలపై ఎటువంటి ప్రేమ లేదన్నారు. మంత్రులు ఇచ్చినప్పటికీ వారిని డమ్మీలుగా చేశారని. టీడీపీ ప్రభుత్వం రాగానే 50 ఏళ్లకే బీసీ లకు పెన్షన్ సదుపాయం కలుగజేయడం జరుగుతుందని. గతంలో మాదిరిగానే బీసీ కార్పొరేషన్. బీసీలకు రుణాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. జగన్ రెడ్డి హయాంలో బీసీ సప్లై లేకుండా చేశారన్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే. ఎస్సీ ఎస్టీలకు రక్షణ చట్టం ఉన్న మాదిరిగా.బీసీలకు కూడా రక్షణ చట్టం కల్పించడం జరుగుతుందన్నారు. తన ఎంపీ కాలంలో వరికపూడిసెల అన్ని అనుమతులు తెచ్చానని. అలాగే శ్రీశైలం నుండి తెలంగా ణకు. నీరు మళ్లించే క్రమంలో తాను పల్నాడు ప్రాంతానికి కూడా మీరు మళ్ళించాలని కోరానని అది అమలు చేయని కారణంగా పల్నాడు ప్రాంతంలో 9 లక్షల ఎకరాలకు నీరు లేకుండా పోయి రైతాంగ నష్టపోయారన్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే గోదావరి నీరు సాగర ద్వారా కుడికాలకు నీరు మళ్లించి చివరి భూముల వరకు నీరు అందించడం జరుగుతుందన్నారు. తన హయాములో జల మిషన్కు 500 కోట్లు నిధులు తీసుకు వచ్చానని అయితే రాష్ట్ర ప్రభుత్వం పనులు చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఒక వినుకొండ ప్రాంతానికి 60 కోట్లు నిధులు తేవడం జరిగిందన్నారు. ఇటీవల టీడీపీలో చేరిన. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ బీసీలకు అండ టీడీపీ అని, వైసీపీలో అవమానాలు భరించలేకనే టిడిపిలోకి తరలివస్తున్నారన్నారు.

పదవుల కోసం తాను ఎప్పుడు ప్రాకులాడలేదని అన్నారు. రాష్ట్ర, జిల్లా బీసీ నేతలు కనకాచారి. పలువురు ఎమ్మెల్సీలు బిజెపి నేతలు మేడం రమేష్, యార్లగడ్డ లోని కుమార్, జనసేన నేతలు శ్రీనివాసరావు, తదితరు బీసీ నేతలు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి కళాశాల ప్రభంజనం

విశాలాంధ్ర-మాచర్ల: ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణానికి చెందిన కృష్ణవేణి కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ వై వెంకట్రామయ్య తెలిపారు. వెంకటరామయ్య మాట్లాడుతూ శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు పట్టణంలోని అన్ని గ్రూపులలో టౌన్ ఫస్ట్ గా ప్రభంజనం సృష్టించిందన్నారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో మాచర్ల పట్టణ నియోజకవర్గ చరిత్రలో రెండు దశాబ్దాలకు పైగా మునుపెన్నడూ లేని విధంగా 986 మార్కులతో స్టేట్ ర్యాం కుతో డి వైష్ణవి నూతన చరిత్ర లిఖించిందన్నారు. అలాగే బైపీసీలో బృంగా సంతో ష్వర్మ 955 మార్కులు, సీఈసీలో ఎస్కె సమీర్బాషా 904 మార్కులతో పట్టణలో టౌన్ ఫస్ట్ గానిలిచారు. ఎంపీసీలో షేక్ షాహీనా 460 మార్కులతో, షేక్ సమీర్ 459 మార్కులు సాధించగా బైపీసీలో యజ్ఞల సౌమ్య 417 మార్కులతో, సీఈసీలో షేక్ నాగుల్మీరా 451, షేక్ మెహతాజ్ 450 మార్కులతో టౌన్ ఫస్ట్గా నిలిచారు. క్వాలి ఫైడ్ అధ్యాపకులచే ఉత్తమ బోధనను అందించడమే తన కళాశాల లక్ష్యమన్నారు. అనంతరం ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, అధ్యాపకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి చెరువులు నూరు శాతం నింపుకునేలా పర్యవేక్షించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలోని తాగునీటి చెరువులను నాగర్జున సాగర్ కుడి కాలువ, కృష్ణ వెస్ట్రన్ డెల్టా కాలువకు విడుదల చేసిన నీటి ద్వారా నూరు శాతం నింపుకునేలా ఇరిగేషన్, ఆర్డబ్లుఎస్, పంచాయితీ రాజ్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో నిరంతర పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ వేణు గోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్డబ్లుఎస్ ఎస్ఈ సురేష్తో కలసి నాగర్జున సాగర్ కుడి కాలువ, కృష్ణ వెస్ట్రన్ డెల్టా కాలువకు విడుదల చేసిన నీటి ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని తాగునీటి చెరువులు నింపటంపై ఇరిగేషన్, ఆర్డబ్లుఎస్, మున్సిపల్ ఇంజనీర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్జున సాగర్ కుడి కాలువ, కృష్ణ వెస్ట్రన్ డెల్టా కాలువకు తాగునీటి అవసరాల కోసం ఏప్రిల్ 17వ తేది వరకు మాత్రమే నీటిని విడుదల చేయటం జరుగుతుందని, ఇరిగేషన్, ఆర్డబ్లుఎస్ శాఖలు రూపొందించి షెడ్యూల్ ప్రకారం ఖచ్చితంగా తాగునీటి చెరువులు నూరు శాతం నింపుకునేలా మండల, గ్రామస్థాయిలోని అధికారులు పర్యవేక్షించాలన్నారు. నిర్దేశిత సమయంలో జిల్లాలోని తాగునీటి చెరువులు పూర్తి స్థాయిలో నింపేలా సంబంధిత శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కావాలంటే ఫ్యాన్కు ఓటు వేయండి

విశాలాంధ్ర-రెంటచింతల : అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా రాష్ట్రంలో జనరంజక పాలన సాగించిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. మండలంలోని జెట్టిపాలెం గ్రామంలో గురువారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయనకు గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. 2014 ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిని విస్మరించి అమలు చేయలేదన్నారు. రుణమాఫీ అని చెప్పి రకరకాల కారణాలతో రైతులను, పొదుపు సంఘాలను మోసం చేశాడన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఐదేళ్లలో దాదాపుగా ప్రతి హామీని నెరవేర్చారన్న సంగతి ప్రజలు గుర్తించాలన్నారు. నిన్న మొన్నటి వరకు వలంటీర్లను తిట్టిపోసిన చంద్ర బాబు ఇప్పుడు నాలుక మడతేసి తాను అధికారంలోకి రూ.10 వేల జీతం ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైసీపీని ఆదరించాలన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి స్థానిక నేతలు అంజయ్య, మండల వైసీపీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, ఎంపీపీ సంపూర్ణమ్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి చౌడేశ్వరి తదితరులు స్వాగతం పలికారు.

14న ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఈ నెల 14వ తేదిన జరగబోయే ముస్లిం మైనారిటీ నాయకుల ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కోరారు. గురువారం పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈ నెల 14వ తేదిన జరగబోయే ముస్లీం మైనారిటీ నాయకుల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం విజయ వంతం చేయాలని, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచాలపై ముస్లిం మైనారిటీ నాయకులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలపై దీటుగా సమాధానం ఇవ్వాలని కన్నా లక్ష్మీనారాయణ మైనారిటీ నాయకులను కోరారు. మైనారిటీ లను జగన్ మాయలో పడటానికి సిద్ధంగా లేరన్నారు. మోసపూరిత ప్రకటనలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ముస్లిం వర్గాలకు తెలియచేయవలసిన బాధ్యత ప్రతి ఒక్క కార్య కర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

భర్త కోసం విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-పెదపారుపూడి: రాష్ట్రంలో త్వరలో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి పామర్రు నియోజకవర్గ అభ్యర్థి వర్ల కుమార్ రాజా ను గెలిపించాలని అతని సతీమణి వర్ల విశ్రమ మండలంలోని అప్పికట్ల, వెంట్రప్రగడ గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి వ్యక్తితో మాట్లాడుతూ తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి కుమార్ రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రెండు చేతులు జోడించి ప్రాధేయపడి శుక్రవారం అడుగుతున్నారు. అదేవిధంగా మచిలీపట్నం పార్లమెంట్ జనసేన పార్టీల కూటమి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి ఎన్నికల గుర్తు గాజు గ్లాసు పై వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా అధికార ప్రతినిధి మైనేని ఇందిరా, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు కూచిపూడి జ్యోతి, ఆ పార్టీ సీనియర్ నాయకురాలు నత్త వాణి, మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, జడ్పిటిసి మాజీ సభ్యుడు చిలక ఆంజనేయులు, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు గుండపనేని శ్రీనివాసరావు (స్వామి), కలపాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాజనకంగా ఇంటర్ ఫలితాలు

విశాలాంధ్ర- పెడన :పెడన బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఆశాజనకంగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ చంద్రశేఖర రామారావు తెలిపారు. ద్వితీయ సంవత్సరం 31 మందికి 16గురు ,ప్రథమ సంవత్సరం 30మందికి 15 గురు ఉత్తీర్ణత సాధించటం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.యం.పి.సి లో పేరక సాయి హర్షిత 948/1000 మార్కులతో కళాశాల టాపర్ గా నిలిచిందని ,బై పి సి లో రెహానా బేగమ్ 663/1000 ,అదేవిధంగా సి ఇ సి గ్రూపులో మయిమున్నీసా 753/1000 మార్కులు ,ఫస్టియర్ బై పి సి షేక్ మొబీనా440కి 408మార్కులు మరియు ఓ ఏ యస్ గ్రూపులో 1000కి 902 పి మధుసురేఖ సాధించారని కళాశాల లైబ్రరీసైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి తెలియజేస్తూ ,సబ్జెక్టు వారిగా ఇంగ్లీషు ,తెలుగుఉర్దూ 100,కామర్స్ 100,మేథ్స్ 81అర్ధశాస్త్రం 86, పౌరశాస్త్రము86శాతం వృక్ష శాస్త్రం ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం కూడా 100శాతం ఉత్తీర్ణత సాధించారని పేరిశెట్టి నాగరవి తెలియజేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులకు అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

హెలిపాడ్ స్థలాన్ని టీడీపీ నేతల పరిశీలన

విశాలాంధ్ర-పెడన: పట్టణం తోట మూలలో ఈ నెల 17వ తేదీన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మరియు జనసేనా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పెడన విచ్చేయుచున్న నేపథ్యంలో శుక్రవారం పెడన నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపిల ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, పెడన జడ్పిటిసి అర్జా నగేష్, పెడన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శలపాటి ప్రసాద్, పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, మండల ప్రధాన కార్యదర్శి సిరం ప్రసాద్, బందర్ రోడ్ లోని హెలిప్యాడ్ స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు.

అంబేద్కర్ జయంతి ప్రశాంతంగా జరుపుకోవాలి -ఎస్సై శ్రీనివాస్

విశాలాంధ్ర -పమిడిముక్కల ఈ నెల14 వ తేదిన అంబేద్కర్ జయంతి ని అధికారులు ఆదేశాలు ప్రకారం గ్రామాల్లో ప్రశాంతత వాతావరణం లో జరుపుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం పమిడిముక్కల పోలీసు రాణా లో డా,, అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని గ్రామాల్లోని పెద్దలు, యువకులు తో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 144సెక్షన్ మరియు పోలీసు యాక్ట్ 30 ప్రకారం ఎలాంటి అసాంఘిక సంఘటన లకు తావులేకుండా పార్టీ గోడవలు, కమ్యునల్ మరే ఇతర గోడవలు లేకుండా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకోవాలని, ఎలాంటి ర్యాలీ గాని మైక్ ఉపయోగించాలన్నా డిఎస్పీ అనుమతి కావాలని,డిజె లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు యువకులు, నాయకులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావుకు అండగా నిలవాలి

విశాలాంధ్ర -గన్నవరం: గన్నవరంలో పోటీ చేస్తున్న సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావుకు ఓట్లు వేసి అండగా నిలవాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు కైలే ఏసుదాసు కోరారు. శుక్రవారం మండలంలోని ముస్తాబాద్ లో సిపిఎం కళ్ళం వెంకటేశ్వరరావు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కొండ ప్రాంతంలో ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇప్పించామని ఆయన తెలిపారు. మట్టి పని కార్మికులు, వ్యవసాయ కూలీల సమస్యలపై పని చేశామని వెంకటేశ్వరరావు గుర్తు చేశారు. ఓటర్ల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజలను ఉద్దేశించి ఏసుదాసు మాట్లాడుతూ దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపిని, దానికి మద్దతు ఇస్తున్న రాష్ట్రంలోని టిడిపి, జనసేన, వైసీపీ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. వామపక్ష పార్టీలు ఇందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. గ్యాస్ నుంచి పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరలు పెంచి ప్రజల కొనుగోలు శక్తిని తగ్గించారన్నారు. విద్యుత్ సర్ ఛార్జీల పేరుతో ప్రజల నడ్డి విరిచారన్నారు. గన్నవరం నియోజకవర్గంలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మీల్స్ ఉద్యమాలకు అండగా నిలిచిన అభ్యర్థి వెంకటేశ్వరరావుకు మద్దతుగా నిలవాలని కోరారు. కళ్ళం రాంబాబు, కె.కోటయ్య, పాల్గొన్నారు.

కొమ్మని కవిత ఎమ్మార్పీఎస్కు సంబంధం లేదు

- ఎమ్మార్పీఎస్ రాష్ట ఉపాధ్యక్షులు రాచేటి మురళి

విశాలాంధ్ర -గన్నవరం: కోమ్మని కవిత యం ఆర్ పి ఎస్ కు ఎటువంటి సంబంధం లేదని యం ఆర్ పి ఎస్ రాష్ట ఉపాఅధ్యక్షులు రాచేటి మురళి తెలిపారు.శుక్రవారం గన్నవరం లోని దళ్లిత వాడలోని అంబేత్కర్ పార్కులో విలేఖర్ల సమావేశంలో మురళి మాట్లాడుతూ కవిత యం ఆర్ పి ఎస్ మహిళ నాయకురాలు అని అడ్డు పెట్టుకుని అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ సంఘం ను అడ్డు పెట్టుకొని సంఘానికి చెడ్డ పేరు తీసుకొస్తుంది విమర్శించారు. కవిత సాంఘిక కార్యకలాపాలు చేస్తే ఉన్నత అధికారులు ఆమె పై ఎటువంటి చర్యలు తీసుకున్న మాకు ఎటువంటి సంబంధం లేదని రాచేటి మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరివిది కుమారి, యం భవాణి. టి మలేశ్వరి,తిరివిది బాయమ్మ, టి జమల్లమ్మ, కొలకులూరి పాపమ్మా, శాంతమ్మ పాల్గొన్నారు.